ఆంధ్రపత్రిక చందా వివరాలు

(ఆదివారం సంచికతో సహా)	విజయవాడ కూ. పై.	పోస్టు ద్వారా కూ. పై.
సంవత్సరం చందా ...	58-00	66-00
అర్ధ సంవత్సరం చందా ...	29-00	33-00
3 నెలల చందా ...	14-50	16-50
నెల చందా ...	4-88	5-60

గమనిక :— పోస్టు ముందుగా చెల్లించివారికే పై చందాలకు పత్రిక పంపబడును.

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA

Regd. H. No. 606

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయవాడ *** బుధవారం 4-7-1973

సంపుటం : 60 సంచిక 92 పుటలు 4 వెల: 16 పైసలు

శుభ సమయములకు చక్కని బహుమతులు

ప్రతి బంగారు, వెండి వగైరా పాత్ర పైగల మా పేరు శ్రేష్ఠతకు పనితనమునకు గీటురాయి

చాపాలాల్ & కం.,

రాష్ట్ర సమస్యకు పరిష్కార పథకం నెలరోజుల్లో వెల్లడి: అందరూ ఆమోదించాలని శ్రీ పి. వి. విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 3:

ఆంధ్రప్రదేశ్‌ను కలతపెడుతున్న సమస్యకు నెల రోజులలోగా కేంద్రనాయకులు ఒక పరిష్కారాన్ని ప్రకటించగలరని, దానిని ప్రజలంతా ఆమోదించే వాతావరణాన్ని ఏర్పరచవలసిందిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పాములపర్తి వెంకటనరసింహారావు నే డిచ్చట విజ్ఞప్తి చేశారు.

నేటి ఉదయం హిమాయత్‌నగర్‌లోని తన బసలో సమైక్యవాద శాసనసభ్యుల, శాసన మండలి సభ్యుల సమావేశంలో శ్రీ నరసింహారావు మాట్లాడుతూ ఎవ్వరు చెప్పవలసిందీ వారు భారత ప్రభుత్వానికి, నాయకులకు చెప్పారు కనుక, దేశ శ్రేయస్సును ప్రజాభ్యుదయాన్ని దృష్టిలో పుంచుకొని వారు అచ్చే నిర్ణయాన్ని సుశక్తితులైన కాంగ్రెస్‌వాదులు లాగా అంతా ఆమోదించాలని కూడా ఆయన చెప్పినట్లు తెలుస్తున్నది. సమస్యకు పరిష్కారం కనుగొనే భారం తమ తలపై నుంచి దిగి, పెద్దల తలపై పడినందుకు శ్రీ నరసింహారావు తమ సంతృప్తిని వెల్లడించినట్లు కూడా తెలుస్తోంది.



"మీరు చెప్పకపోతే మీ చుట్టానికి నేను చెప్తాను పొమ్మని, లేకపోతే భయం అంటూ ఎన్నాళ్ళు ఇంకా మనింట్లో తిష్ఠవేస్తాడట!"

బస్సు ఢీ కొని కానిస్టేబుల్ మృతి

విజయవాడ, జూలై 3: ఈ ఉదయం 11 గంటల సమయంలో సైకిల్‌మీద వస్తున్న విజయవాడ ఆరవ టౌన్ పోలీసు కానిస్టేబుల్, ఆర్.టి.సి. బస్సు ఢీ కొనగా అక్కడికక్కడే మరణించాడు. ఈ ప్రమాదం కృష్ణలంక నల్లగేటు సమీపంలో జరిగింది. చనిపోయిన హెడ్‌కానిస్టేబుల్ పేరు ఎమ్. సుబ్బారావు. వయస్సు 50 సంవత్సరాలు ఉండవచ్చు.

బస్సు డ్రైవర్ 3వ టౌన్ పోలీసు స్టేషన్‌కివెళ్ళి లొంగిపోయినట్లు తెలిసింది. ప్రమాదం గురించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

——:o:——

తమిళనాడులో విద్యుచ్ఛక్తి పంపిణీలో అవినీతి

మద్రాసు, జూలై 3: తమిళనాడులో విద్యుచ్ఛక్తి పంపిణీ విషయంలో బ్లాక్ మార్కెట్‌గాని లేదా అవినీతిగాని జరుగుతున్నట్లు వచ్చిన ఆరోపణలు నిజంకాదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎస్. మాధవన్ అన్నారు.

తమిళనాడు కాంగ్రెసు కమిటీచేసిన ఆరోపణకు మంత్రి సమాధానమిస్తూ విద్యుదుత్పత్తికీ దాని పంపిణీకి సంబంధించిన ఎక్కౌంట్లు పుస్తకాలలో అన్ని అంశాలు సక్రమంగానే వున్నవని చెప్పారు.

కొన్నిచోట్ల విద్యుచ్ఛక్తి పంపిణీలో నష్టాలు వచ్చినంతమే అవి ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహారు తదితర రాష్ట్రాలలో పోల్చితే తమిళనాడులో చాలాతక్కువని మంత్రి పేర్కొన్నారు.

కంబోడియాలో 800 మంది కమ్యూనిస్టుల వధ

సాంఫెన్, జూలై 3: కంబోడియాలోని మూడు రహదారుల పరిసర ప్రాంతాలలో ఎనిమిదివందల మంది కమ్యూనిస్టుల మృతదేహాలు కనిపించాయని కంబోడియా సైన్యాధ్యక్ష వర్గం నిన్న అధికారికంగా ప్రకటించింది.

భారీ శతఘ్నులతో జరిపిన బాంబులదాడి విమానాల దాడులవల్ల వీరిలో మరణించారు.



త్రిభాషా సూత్రం: తమిళనాడు తిరస్కృతి

మద్రాసు, జూలై 3: తమిళనాడులోని పాఠశాలలో త్రిభాషాసూత్రాన్ని ఇంగ్లీషు, తమిళం, హిందీ భాషలు ప్రవేశ పెట్టవలసిందిగా కేంద్రం చేసిన సూచనను, తమిళనాడు ప్రభుత్వం తిరస్కరించింది.

(1967 లో డి. ఎం. కె. అధికారంలోకి వచ్చిన పిదప త్రిభాషా సూత్రం స్థానే ద్విభాషా సూత్రం — ఇంగ్లీషు— తమిళం ప్రవేశ పెట్టబడినది)

ఇటీవల హైదరాబాదులో జరిగిన దక్షిణ మండలం రాష్ట్రాల కౌన్సిల్ సమావేశంలోగ్రోడ యీ సూత్రాన్ని దక్షిణమండల కౌన్సిల్ సమావేశం ఆమోదించివున్నదనే కారణంపై తిరిగి ప్రవేశపెట్టాలని దేశీయాంగ మంత్రిత్వ శాఖ సూచించింది.

పై కౌన్సిల్ సమావేశంలో, తమిళనాడు ప్రభుత్వం తన అభిప్రాయాన్ని స్పష్టంగా చేసి ఉందనీ, భారత ప్రభుత్వంతో యీ విషయంలో ఏకీభవించటంగానీ, కనీసపక్షం దక్షిణ మండలం కౌన్సిలు సమావేశం నిర్ణయాన్ని ఆమోదించటంగానీ సాధ్యంకాదు. అనిస్పష్టంగా చేయటం జరిగిందనీ, రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. మాధవన్ విలేకరులకి తెలియు జేశారు.

రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో హిందీని ఒక నీడియంగా చేయాలనే కేంద్రం చేసిన మరొక సూచనని కూడా రాష్ట్ర ప్రభుత్వం త్రోసిపుచ్చిందని ఆయన చెప్పారు.

దక్షిణ మండలం సమావేశానికి దేశీయాంగశాఖమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అధ్యక్షత వహించి ఉన్నారు.

——:o:——

అధిక ధరల నిరోధంలో ప్రభుత్వ వైఫల్యం

సంస్థాకాంగ్రెస్ విమర్శ

న్యూఢిల్లీ, జూలై 3: ధరల పెరుగుదలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని నిన్న ఇక్కడ జరిగిన సంస్థా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో సభ్యులు పేర్కొన్నారు. గోధుమల సేకరణకు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడమే ఇందుకు తార్కాణమన్నారు. ధరల పెరుగుదలను నిరోధించడానికి సరిపోలిన సంబంధమైన దర్యాప్తులను ప్రభుత్వం తీసుకోనందుకు కార్యవర్గం విచారాన్ని వ్యక్తం చేసింది.

శాంతో రాజకీయ పరిస్థితిని సమీక్షించేందుకు, యు. పి. లో రాష్ట్రపతి పాలనను నిర్విచడం రాజ్యాంగ విరుద్ధమని కార్యవర్గం తెలియజేసింది.

——:o:——

రు. 40 వేలు విలువ చేసే దొంగరవాణా బంగారం స్వాధీనం

కోయంబత్తూరు, జూలై 3: నిన్న ఉదయం మంగళూరు ఎక్స్‌ప్రెస్‌లో పాదనూరులోకి దిగిన ఒక ప్రయాణికునివద్ద నుంచి సుమారు రు 40 వేలు విలువ చేసే 7 బంగారు కడ్డీలను ఎక్సైజు అధికారులు స్వాధీనంచేసుకొన్నారు.

ఆ ప్రయాణికుని స్వాంట్ చాలా జేబులో నుంచి, యీ దొంగరవాణా చేసిన బంగారు కడ్డీలను ఎక్సైజు అధికారులు తీసుకొని సోదా చేసుకున్నారు.

ప్రధాని ఇప్పుడు ప్రజల తీర్పుకు నిలవాలి

—శ్రీ అద్వానీ వాదన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 3: 1971 మధ్యంతర ఎన్నికలలో మెజారిటీ సంపాదించిన ప్రభుత్వం కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించినప్పటికీ, సంఖ్యాబలంవున్న రాష్ట్రాలలో స్థానం, కాంగ్రెస్ ప్రభుత్వాలు పతనమైపోతున్న దృష్ట్యా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ వెంటనే ప్రజల తీర్పును పొందడానికి ఎన్నికలు జరపాలని భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వాని (ఎం. పి.) నేడిచ్చట సూచించారు.

శ్రీ అద్వాని నేటి సాయంకాలం ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ సుస్థిర ప్రభుత్వాలను కొనసాగించలేక పోయినందున, దారిద్ర్య నిర్మూలన నినాదంగా మిగిలినందున లోక్ సభకు, రాష్ట్ర శాసనసభలకు తిరిగి త్వరలో ఎన్నికలు జరపవలసివస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతరంగిక సంక్షోభంలో పడిపోయిందని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారంలో కేంద్రం తాత్సారం చేస్తున్నదని ఆరోపించినందుకు శ్రీ అద్వాని తీవ్రంగా విమర్శించారు. రాజకీయ పరిస్థితి అదుపు తప్పినందువల్లనే ప్రధాన మంత్రి ఆంధ్ర వ్యవహారంపై నిర్ణయం తీసుకోజాలక పోతున్నారని ఆరోపించారు. దేశీయాంగ మంత్రి శ్రీ దీక్షిత్ ఆంధ్ర నాయకులతో పదే పదే చర్చలు నుగించినప్పటికీ, రాష్ట్రపతిపాలన పొడిగిస్తామని మనకు ప్రజలకు ఎట్టి హామీ ఇవ్వలేకపోయారని శ్రీ అద్వాని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ విభజనవల్ల మాత్రమే ఈ సమస్య పరిష్కారం అగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో ప్రజాభిప్రాయం ఏట్టి అభ్యంతరాలు వస్తాయో పరిశీలించి వుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరిపి తెలంగాణ ప్రజలకు కూడా న్యాయం చేయవలసి వుంటుందని కూడా ఆయన సూచించారు. ఆంధ్ర ప్రజలు రెండవదైన విభజన సమస్యపై ఎన్నికలు జరపవలసి, అప్పుడు ప్రజల తీర్పును అంగీకరించి తీరవలసి వుందని కూడా శ్రీ అద్వాని సూచించారు.

కాంగ్రెస్ కార్యాచరణ సమితి కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 3: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి, తెలంగాణా ఫ్రంట్ సంయుక్త సమావేశం జరపడంకోసం ప్రత్యేకవాద శాసన సభ్యుల మద్దతును సంపాదించడానికి సమైక్యవాద సంఘం వివిధ జిల్లాలలో పర్యటించాలని నిర్ణయించారు.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు నేడు ఈ విషయం ప్రకటించారు. జూన్ 28—30 తేదీలలో హైదరాబాదులో జరిగిన తమ సమితి నిర్ణయాలను పత్రికలకు విడుదల చేశారు.

ఉస్మానియాను పోటీలో నామినేషనేల ఉపసంహరణ

హైదరాబాదు, జూలై 3: ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనెట్‌లోని పట్టభద్రుల నియోజక వర్గం స్థానానికి దాఖలైన 62 నామినేషనులలోను కింది 10 నామినేషనులు ఉపసంహరింపబడినవి:

శ్రీయుతులు సత్యనారాయణ జె., ధర్మారెడ్డి ఎ., రత్నం బి., రంగారావు ఎ., మహమ్మద్ అబ్దుల్‌గని, మొల్లివిలియన్, సుబ్బారావు టి., వి. రామకృష్ణారావు టి., శ్రీ విద్యాచార్య డి. కె., మహమ్మద్‌ఫజిల్‌హుస్సేన్.

హైదరాబాదు, జూలై 3: భారత్ చేనేత్ల అణువిద్యుదుత్పత్తి భృహత్ కార్యక్రమాన్ని దేశీయంగా పెంపొందించిన సాంకేతిక పరిజ్ఞానం, పదార్థాలతో నిలకడగా అమలు జరిపి, ఈ కార్యక్రమానికి నిజమైన స్వావలంబన శీలం సంతరించి జయుడానికి యిప్పుడు అవకాశం ఏర్పడింది.

హైదరాబాద్‌లోని అణుయింధనవాడను సందర్శించిన పత్రికా రచయితల బృందంతో ఆ వాడ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఎం. కె. రావు మాట్లాడుతూ, అణువిద్యుదుత్పత్తి ఉత్పత్తి గొలుసులో ఈ వాడ ముఖ్యమైన భాగమని, యిది భాభా అణు పరిశోధనా కేంద్రం యొక్క వివిధ విభాగాలు పలు సంవత్సరాలుగా విస్తృతంగా జరిపిన పరిశోధన, అభివృద్ధి కృషి యొక్క సత్ఫలితమని పేర్కొన్నారు.

ఈవాడలో యురేనియం ఇంధనం ఉత్పత్తి అవుతుంది.

ఐదవ ప్రణాళిక అదనపు వనరుల పరిమాణం పెంచాల్సివచ్చే పరిస్థితి

న్యూఢిల్లీ, జూలై 3: అయిదవ ప్రణాళిక వనరులను అంచనా వేయడానికి ప్రణాళికా సంఘం చేస్తున్న కృషి ఫలితంగా, అదనపు వనరుల సమీకరణ పరిమాణం పెంపుదల సూచ్యం అవుతుందని, ఆయవ్యయాల భాగాలో వ్యత్యాసం మరింత పెద్దదిగా వెల్లడవుతోందని భావించబడుతున్నది. ఈ కృషి ఈ నెల మధ్య భాగం నాటికి పూర్తి కావలసివున్నది.

6615 కోట్ల రూపాయల మేరకు అదనపు వనరులు సమీకరించవలసి వుంటుందని గత జనవరిలో ప్రచురించబడిన దృక్పథ పత్రంలో పేర్కొనబడింది. ధరలు బాగా పెరిగిపోయినందున, ప్రణాళిక భౌతిక పరిమాణం బాగా దెబ్బతినకుండా పుండేందుకు గాను ఆర్థిక పరిమాణం పెంచాలని వనరుల పరిశీలక బృందం సూచించే అవకాశం వున్నది.

ధరల పెరుగుదల వల్ల కేంద్రం, రాష్ట్రాలు ఈ ఏడాది పన్నుల విషయంలో గైకొన్న చర్యలవల్ల ఆదాయం పెరిగినప్పటికీ అభివృద్ధేతర పద్దులకు ముఖ్యంగా మూడవవేతన సంఘం నివేదిక, ఆహార ధాన్యాల సబ్సిడీ పెంపుదల వల్ల ఖర్చు పెరుగుతుంది.

——:o:——

హైదరాబాదు, జూలై 3: ఖమ్మంజిల్లాలో ఆదివాసుల చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఉద్దేశించిన బలవర్ధక ఆహార పథకం కింద రు. 4.27 లక్షలు ఆదివాసుల సంక్షేమ శాఖ కైలెక్కలు విడుదల చేశారు.

పాల్వంచలో నిరుద్యోగుల ప్రదర్శన

కొత్తగూడెం, జూలై 3: పాల్వంచ సర్పంచ్ శ్రీ వెంకటేశ్వరరావు నాయకత్వాన అయిదువేలమంది గత ఆదివారంనాడు ప్రదర్శన జరిపి కొత్తగూడెం థర్మల్ విద్యుత్కేంద్రం అధికారులకు ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ విద్యుత్కేంద్రం, కెబ్బెట్టిపని అనే కట్టు, సిబ్బంది గృహాలు, ఎరువుల ఫ్యాక్టరీ— వీటి నిర్మాణంవల్ల అయిదు వేల ఎకరాల భూమిని కోల్పోయామని, అందువల్ల జీవనాధారం లేదని, ఈ ప్రాజెక్టులలో ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు తమకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ మెమొరాండం ప్రతులను గవర్నరు జలహారాలు శ్రీ వరీన్‌కు, విద్యుత్మండలి అధ్యక్షునకు పంపారు.

——:o:——

నిజామాబాద్ మిల్లుపై దాడి

హైదరాబాదు, జూలై 3: శ్రీ శ్రీనివాసరావు సబ్బవిన్ నిజామాబాద్ తాసిల్దార్ జూన్ 29వ నిజామాబాద్ పిట్టంలోని ఒక బియ్యం మిల్లు మీద హఠాత్తుగా దాడిచేసి రు 40 వేలు కిమ్మతు చేసే 220 బస్తాల ధాన్యం, 140 బస్తాల బియ్యం స్వాధీనంచేసుకున్నారు. డి. ఆర్. వో. శ్రీ ఎం. గోపాల కృష్ణారావు ఆధ్వర్యాన ఈ దాడి జరిగింది.



మీర్ మూతన ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్

భూముల కొనుగోలు వ్యవహారం: ముఖ్యమంత్రి ప్రకటన

చండీఘర్, జూలై 3: హర్‌చంద్ కమిటీ నివేదికవల్ల పంజాబ్ ప్రభుత్వములో సంక్షోభం తలయెత్తలేదని, అయితే అవాయకులు శిక్షింపబడకుండాను, పేరుకు తప్పించుకోకుండాను చర్యలు తీసుకోవలసిన సమస్యలు మాత్రం ఉత్పన్నమైనవని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గియానిజైల్‌సింగ్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

అనిసీతిని నిర్మూలించడం తమ ప్రభుత్వ విధి అని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా రాజీనామాలు చేసినవారిని ఆయన ప్రశంసిస్తూ, ప్రతిపక్షాలవారు అసత్య ప్రచారానికి స్వస్తి చెప్పి, తగు చర్యలు గైకొనడంలో ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

పంజాబ్ గవర్నర్‌తో స్వరన్‌సింగ్ చర్చ

హర్‌చంద్ కమిటీ నివేదికపై

చండీఘర్, జూలై 3: పంజాబ్ వ్యవసాయశాఖ మంత్రి కెప్టెన్ రతన్‌సింగ్ నేటి ఉదయం తమ పదవికి రాజీనామా చేశారు.

హర్‌చంద్ కమిటీ నివేదిక సందర్భంగా రాజీనామా చేసిన ప్రముఖ నాయకులలో ఈయన మూడవవాడు. ముఖ్యమంత్రి పట్ల తనకు పూర్తి విశ్వాసం కలదని ఆయన చెప్పారు.

శాసనసభాధ్యక్షుడు శ్రీ దర్బారాసింగ్ కూడా కాంట్రాక్టులకు కేటాయించిన భూములను 1963లో కొనుగోలు చేసినట్లు హర్‌చంద్ కమిటీ నివేదికలో పేర్కొనబడింది. కాంగ్రెసు అధిష్ఠానవర్గం నుంచి ఆదేశాలు వస్తే తప్ప తాను రాజీనామా చేయనని ఈయన తెలిపారు.

ఇదిలా ఉండగా వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నిన్న చండీఘర్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో హర్‌చంద్ కమిటీ నివేదికపై చర్చ జరగలేదని, కెప్టెన్ రతన్ సింగ్ నేడు పత్రికలవారితో చెప్పారు.

శ్రీ స్వరన్‌సింగ్ నిన్న పంజాబ్ గవర్నరును కలుసుకుని హర్‌చంద్ కమిటీ నివేదికను గురించి చర్చించినట్లు— ఈ చర్చలో ముఖ్యమంత్రి కూడా పాల్గొన్నట్లు తెలియవచ్చింది.

——:o:——

పంజాబ్ వ్యవసాయ మంత్రి రాజీనామా

చండీఘర్, జూలై 3: పంజాబ్ వ్యవసాయ మంత్రి కెప్టెన్ రతన్‌సింగ్ ఈ ఉదయం తన మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. రాజీనామా విషయమై ఒక నిర్ణయం చేసే వరకు పదవిలో ఉండవలసిందిగా ముఖ్యమంత్రి గియానిజైల్‌సింగ్, రతన్‌సింగ్‌ను కోరారు.

——:o:——

కర్నూలులో దోపిడీ ముఠాకై గాలింపు

పోలీసు కుక్కల రాకపు

కర్నూలు, జూలై 3: ఇక్కడ ఈ నెల ఒకటవ తేదీన జరిగిన ఒక దోపిడీ నేరం సందర్భంగా హైదరాబాద్ నుంచి పోలీసు కుక్కలను తీసుకువచ్చి నేరం జరిగిన ప్రదేశానికి తీసుకువెళ్లారు.

దోపిడీ ముఠా గత ఒకటవ తేదీ రాత్రి స్థానిక అధ్యాపకుని ఇంటిలో ప్రవేశించి ఆయన భార్యను కొట్టి ఏడుపు దోచుకొని పోయింది. ఈ ప్రాంతంలోని ఎరువుల తెగకు చెందిన ముఠా ఈ దోపిడీ చేసినట్లు అనుమానించి పోలీసులు విచారణ జరుపుతున్నారు.

తూర్పు గోదావరి జిల్లాలో సెకండరీ స్కూలు పరీక్షలు

అమలాపురం, జూలై 3: తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్తు సెకండరీ పాఠశాలలలో ఉమ్మడి వార్షిక పరీక్షలు ఉన్నతాధికారులు పాఠశాలల అధికారులకు అందజేసిన కొత్త టైమ్‌టేబుల్ ప్రకారం ఈ నెల 9వ తేదీ సోమవారము ప్రారంభం కాగలవని ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి శ్రీ వి. వెంకటరావు తెలియజేస్తున్నారు.

——:o:——

కేరళలో రేజరు బ్లేడుల ఫ్యాక్టరీ

కోజికోడ్, జూలై 3: దక్షిణభారత దేశంలో మొట్టమొదటగా పేర్కొనబడుతున్న రేజర్ బ్లేడుల ఫ్యాక్టరీ కోటి రూపాయల పెట్టుబడితో ప్రయివేటు రంగంలో కేరళలో త్వరలో ఏర్పాటు కానున్నది. లండన్ వాస్తవ్యులు శ్రీ కె. కె. రామదాస్ అనే వారు దానిని జర్మన్ కంపెనీ సహకారంతో నెలకొల్పుతున్నారు.

ఈ ఫ్యాక్టరీని త్రిచూర్‌లో నెలకొల్పగలరని సాలుకు 120 మిలియనుల బ్లేడులు ఉత్పత్తి అయ్యే ఈ ఫ్యాక్టరీలో నూరు మందినిపుణులైన కార్మికులకు పని లభించగలదని తెలుస్తున్నది.

——:o:——

పనుపంట తగ్గుదల

హైదరాబాదు, జూలై 3: ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది పనుపు పంట విస్తీర్ణం 17 శాతం తగ్గినట్టు 1972—73 వ్యవసాయపు పంటల విస్తీర్ణం అంచనాలనుబట్టి తెలుస్తున్నది. 1971—72లో 22,800 హెక్టార్లలో ఈ పంటను వేయగా, ఈ ఏడాది 18,300 హెక్టార్లలో మాత్రమే వేశారు.

అణు విద్యుదుత్పత్తిలో భారత్ స్వావలంబన

హైదరాబాదు, జూలై 3: భారత్ చేనేత్ల కె. రావు మాట్లాడుతూ, అణువిద్యుదుత్పత్తి ఉత్పత్తి గొలుసులో ఈ వాడ ముఖ్యమైన భాగమని, యిది భాభా అణు పరిశోధనా కేంద్రం యొక్క వివిధ విభాగాలు పలు సంవత్సరాలుగా విస్తృతంగా జరిపిన పరిశోధన, అభివృద్ధి కృషి యొక్క సత్ఫలితమని పేర్కొన్నారు.

ఈవాడలో యురేనియం ఇంధనం ఉత్పత్తి అవుతుంది.

భారత్ - పాక్ సమావేశంపై బంగ్లాతో ఢిల్లీ సంప్రదింపులు

శ్రీనగర్, జూలై 3: ప్రధానమంత్రి ఎమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎన్. హక్సర్ బంగ్లాదేశ్ నాయకులతో చర్చలు జరిపేందుకు ఢాకా బయలుదేరి వెళ్ళినట్లు భావించబడుతున్నది.

ప్రధానమంత్రితోనూ నిన్న సమావేశమైన శ్రీ హక్సర్ తన సెలవు తగ్గించుకొని నేడిక్కడి నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

పాకిస్తాన్‌లోని బెంగాలీలు, బంగ్లాదేశ్‌లోని పాక్ యుద్ధ ఖయిదీల హామీపై భారత్— బంగ్లాదేశ్‌లు చేసిన సంయుక్త ప్రతిపాదనలనుగురించి చర్చించేందుకు భారత్— పాకిస్తాన్‌లు జరిపే అధికార స్థాయి సమావేశాన్ని గురించి శ్రీ హక్సర్ బంగ్లాదేశ్ నాయకులతో చర్చించగలరని తెలుస్తున్నది.

శ్రీ హక్సర్ ఈ ఏడాది మార్చిలో బంగ్లాదేశ్‌లో జరిపిన పర్యటనలో ఇరువురు భారత్—బంగ్లాదేశ్‌ల సంయుక్త ప్రకటనలు ఏర్పడడానికి కారణం జరగేలా చేసింది.

ముందేలో భారత్— పాకిస్తాన్‌ల అధికారుల సమావేశం జరపాలని సూచిస్తూ పాకిస్తాన్ పంపిన తాజా వర్తమానం పై భారత్, బంగ్లాదేశ్‌లతో సంప్రదింపులు జరుపుతున్నది. ఈ వర్తమానానికి భారత్ సమాధానం పంపే ముందు ఇంకా చర్చలు జరపడం అవసరమని భావించబడినట్లు కనిపిస్తున్నది.

ఇది ఇలా వుండగా చర్చల సరళిని గురించి తాము సన్నిహితంగా గమనించేందుకు వేలుగా భారత్— పాక్ చర్చలు పాకిస్తాన్‌లో లేక భారత్‌లో జరగాలని బంగ్లాదేశ్ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. పాకిస్తాన్—బంగ్లాదేశ్‌లతో నిర్బంధంలో గల పాకిస్తాన్ యుద్ధ ఖయిదీలను బదిలీ చేయాలని భారత్— బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనలో ప్రతిపాదించబడినట్లు తెలుస్తున్నది. భారత్— పాకిస్తాన్‌ల చర్చలు జరుగుచుండడం, ఈ సమావేశం భారత్‌లో జరగాలని బంగ్లాదేశ్ అభిప్రాయపడుతున్నది.

భారత ప్రధానినే కదలించిన కథ! 'అనురాగ్'

ప్రఖ్యాత దర్శకురాలు 'శక్తిసామంత్' నిర్మించిన 'అనురాగ్' కథనాని మన ప్రధాని శ్రీమతి ఇందిర వాగ్దానం చేశారు, ఏమని? తన మరణానంతరం తన కళ్ళు అంధులకు సమర్పించవలెనని, ప్రధానినే కదలించి వేసిన ఆ కథ ఏమిటో 'అనురాగ్' చిత్రం చూచి తెలుసుకోండి!

బస్సు నదిలో పడి 75 మంది మృతి

ఆగ్రా, జూలై 3: ఆగ్రా నుంచి రాజఘాట్‌కు వెడుతున్న ఒక బస్సు నిన్నటి భారీ వర్షాలవల్ల పొంగుతూ నదిలోకి కొట్టుకుపోగా 75 మంది ప్రయాణికులు మరణించారని నమ్ముతున్నారు. ఈ సంఘటన ఆగ్రాలోని 12 కిలోమీటర్ల దూరంలో జరిగింది.

గంటల పంచాంగం

శ్రీ క్రోధినామ సం. ఆషాఢ శుద్ధ పంచమి: 1973 వ సం. జులై 4 బుధవారం
బుధ: శుద్ధ పంచమి: రా 3.00, మఘ: ప. 4.43, శేష వర్జ్యం: ఉ. 6.52 వరకు.
1973 సం. జులై 5 గురువారం
గురు: శుద్ధ షష్ఠి: రా. 1.59, పుబ్బ: ప. 4.07, వర్జ్యం: రా. 11.22 మొదలు 12.59 వరకు.

వేలంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒకు లేయవి మొదలించిన
మహిత యత్నమెయిలు తన మహిమంబులనుగూడ
రొకుంబలు మది పేయకునికి
నరాయణుడు పరమ ధర్మపథములకెల్ల నీ
(మహాభాగవతము)

శ్రీ క్రోధినామ సం. ఆషాఢ శుద్ధ పంచమి:
బుధవారం

భారతరత్నం బహిష్కారం

---:o:---

కొన్ని దశాబ్దాల క్రితం ఒక సుప్రసిద్ధ రచయిత తన ప్రపంచ చరిత్రలో మహమ్మదీయ మతస్థులకి నచ్చని కొన్ని వాక్యాలు వాడినందుకు పెద్ద సంచలనం కలిగింది. భారతదేశంలో కూడ కొన్ని సంవత్సరాల పూర్వం బొంబాయిలో ఒక సంస్థవారు అమెరికన్ రచయితల పుస్తకం ఒకదానిని వెలువరించినప్పుడు మహమ్మదీయులలో తీవ్రమయిన అసంతృప్తి చెలరేగింది. ఆ సంస్థ అధిపతిగా చెలామణి అవుతున్న శ్రీ కె. ఎమ్. మున్షీ బహిరంగంగా తమ తప్పుని అంగీకరించారు. ఇప్పుడు కేరళలో మరొక ఊహించవచ్చు.

కోర్టులో పోలీసులను కికురించి సురేందర్‌సింగ్ కైరాన్ పరారీ

చండీఘర్, జులై 3 : రెండు కేసులకు సంబంధించి పంజాబు మాజీముఖ్యమంత్రి శ్రీ. ప్రతాప్‌సింగ్ కైరాన్‌కుమారుడు శ్రీ సురేంద్రసింగ్ కైరాన్ ఎం. ఎల్. ఏ., నేరాలు రుజువైనట్లు (దృవీకరించి విన్న పంజాబు హైకోర్టు రెండు కేసుల్లో నాల్గు మాసాల శిక్షను విడి కలుదు (సాధారణ జైలుశిక్ష) విధించింది. అయితే నేటి ఉదయం వరకు శ్రీ సురేందర్‌సింగ్ కైరాన్ పోలీసులకు లొంగిపోలేదు.

ఆదాయం పన్ను చట్టం 277వ సెక్షను క్రింద రెండు కేసుల్లో ఆయన దోషి అని కోర్టు తీర్పు చెప్పింది. విధించిన శిక్ష ఒకటి తరువాతఒకటి అమలు జరగాలని కూడా పేర్కొన్నది.

శ్రీ కైరాన్ హాజరయి ఉన్నప్పుడే తీర్పు చెప్పింది. కోర్టు ప్రకటించబడిన వెంటనే శ్రీ కైరాన్ తరపు న్యాయవాది నిందితుని, జైలులోపల విడుదల చేయాలనీ, డివిజన్ బెంచికి అప్పీలు దాఖలు చేసేదాకా శిక్షను నిలిపి ఉంచాలనీ, కోర్టుకు అభ్యర్థించారు.

న్యాయమూర్తి శ్రీ ఎస్.ఎస్.నంధావాలియా ఆలోచనలు.

12 అన్-ఎయిడెడ్ కాలేజీలకు రు. 5 లక్షల అడ్‌హాక్ గ్రాంటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 3 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12 అన్—ఎయిడెడ్ కళాశాలలకు రు. 5 లక్షల మేరకు అడ్వాన్సు అడ్‌హాక్ గ్రాంట్‌లను సహాయంగా మంజూరు చేసింది.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అటువంటి కళాశాలలకి చెప్పదగిన మేరకు సహాయం అందించే విషయం పరిశీలించబడుతుందనీ, యీ విషయంలో తుది నిర్ణయం జరిగేలోగా అట్టి కళాశాల అధ్యాపకుల జీతాల బకాయిలను చెల్లించేందుకు అడ్వాన్సు అడ్‌హాక్ గ్రాంట్లు యివ్వడం జరుగుతుందనీ, జూన్ 29వ గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్, పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పి ఉన్నారు.

కళాశాలల పేర్లు, ఒక్కొక్క కళాశాలకి మంజూరు చేసిన అడ్వాన్సులు యీ క్రింద వివరించబడినవి : శ్రీమతి కె. ఆర్. స్త్రీల కళాశాల రాజమండ్రి రు 35 వేలు, ఎస్.టి. ఆర్. కాలేజి నందిగామ రు 45 వేలు, ఎస్. ఆర్. ఎస్. కాలేజి జగ్గయ్యపేట రు 45 వేలు, శ్రీ. కె. సి. కాలేజి గుంటూరు రు 55000, ఎ. ఆర్. కాలేజి నిలకలూరిపేట రు 45వేలు, ఆర్. వి. వి. ఎస్. కాలేజి అమరావతి రు 40 వేలు, పెదనందిపాడు అర్ట్స్ అండ్ సైన్సు కాలేజి పెదనందిపాడు రు 45 వేలు, ఎస్. వి. కె. పి. కాలేజి మార్కాపురం రు 45వేలు, విశ్వోదయ కాలేజి వెంకటగిరి టపుసు రు45 వేలు, సి. కె. ఎం. కాలేజి వరంగల్లు రు 40 వేలు, కె. ఆర్. ఆర్. కాలేజి కోదాడ రు 40 వేలు, ఎ. జె. బోధన కళాశాల మచిలీపట్నం రు 20 వేలు.

భారత వాణిజ్యమంత్రి ఢాకా చేరిక

ఢాకా, జులై 3: భారత వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. చటోపాధ్యాయ, జులై 5 వ తేదీన పంతకాలు జరగనున్న భారత్, బంగ్లాదేశ్ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి బంగ్లాదేశ్ వాణిజ్య మంత్రితో చర్చలు జరపడానికి ఢాకాకు వచ్చారు. ఆయన యిక్కడ మూడు రోజుల పాటు వుంటారు.

విమానాశ్రయంలో ఆయనకు బంగ్లాదేశ్ విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ కమరుజ్జమాన్, భారత హైకమిషనర్ శ్రీ సుబిమల్‌దత్తా సాగతమిచ్చారు.

స్వాతంత్ర్య యోధుల పింఛను మంజూరులో జాప్యం: విజయవాడ సభ విమర్శ

విజయవాడ, జులై 3: విజయవాడపట్టణ తాలూకా, నందిగామ, గన్నవరం ప్రాంత స్వాతంత్ర్య యోధుల సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. గుంటూరు ప్రతినిధులు కూడా అభ్యర్థనపై వచ్చారు.

స్వాతంత్ర్యయోధుల పింఛను దరఖాస్తుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదని శ్రీ మల్లెల శ్రీధరమూర్తి విమర్శించారు. కృష్ణాజిల్లా స్వాతంత్ర్య యోధుల సంఘ కన్వీనర్ శ్రీ తంగిరాల వీరరాఘవ రావు మాట్లాడుతూ 600 వరకు వచ్చిన దరఖాస్తులలో 240 వరకు పింఛనులు మంజూరయ్యాయనీ దరఖాస్తులు కొన్ని హైదరాబాదులోను, కొన్ని ఢిల్లీలోను ఉన్నాయనీ చెప్పారు. 350 మందికి తామ్రపత్రాలనివ్వాలని సిఫార్సు చేయబడిందనీ, స్వాతంత్ర్య యోధుల పేర్లు జిల్లా ఫలకాల మీద చెక్కించి ఆయా మండలాల, పట్టణాలలో మునిసిపల్ కార్యాలయాలలో శాశ్వతంగా ఉంచే ఏర్పాట్లు జరుగుతున్నాయనీ చెప్పారు.

కలెక్టర్ కార్యాలయం నుంచి కాగితాలు కదలడం లేదని గుంటూరు ప్రతినిధులు తెలిపారు.

స్వాతంత్ర్య సమర యోధురాలు శ్రీమతి మదుపిళ్ళ భ్రమరాంబ మృతికి సంతాపం తెలిపారు.

---:o:---

సందకుమార్‌కు యావజ్జీవ ఖయిదు

అజికోడన్ రాఘవన్ హత్య కేసులో నిందితుడు

త్రివేండ్రం, జులై 3: మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు అజికోడన్ రాఘవన్‌ను సెప్టెంబర్ 23న హత్య చేసినందుకు సందకుమార్‌కు నిన్న యావజ్జీవకారాగారశిక్ష విధించబడింది. ఈ కేసుకు సంబంధించిన 8 మంది నిందితులలో సందకుమార్ ఒకరు.

మరో ఆరుగురు నిందితులకు వివిధ నేరాలకు ఒక్కొక్కరికి 18 మాసాల బొప్పున కఠిన కారాగార శిక్ష విధించబడింది.

పాత శత్రుత్వం కారణంగా రాఘవన్‌ను హత్య చేసేందుకు కుట్ర చేశాడనీ ఆరోపించబడిన ఎనిమిదవ నిందితుడు మాజీ మార్క్సిస్ట్ ఎం. ఎల్. ఎ., కమ్యూనిస్టు యూనిటీ సెంటర్ (త్రివాది) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. ఆర్యన్ నిర్దోషి అని జిల్లా సెషన్స్ న్యాయమూర్తి వదలివేశారు.

రాఘవన్ సెప్టెంబర్ 23 న బస్సు దిగి త్రివేండ్రంలో ఒక లాడ్జి వైపు వెడుతుండగా ఏడుగురు నిందితులు ఆయనను కొట్టారని సందకుమార్ ఆయనను కత్తితో పొడవగా ఆయన అక్కడికక్కడే మరణించారని ప్రాసిక్యూషన్ వాదించింది.

ఆకాశవాణి

5-7-1973
గురువారం

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళ ధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45వాద్యగోష్ఠి 6.55 పాడి—పంట 7.15 సంస్కృత పరిచయము 7.30 వేణువు 7.45 సంగీత శిక్షణ

మ. 12.05 వేణువు 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ

సా. 5.30 శంకరరావు: సితార్ 5.50 సుఖసంసారం 6.30 బాలవిహార్ 6.55 సోమవారం 7.00 అనగ అనగ 7.15 ఇల్లాపాకిలి 7.45 చిత్రసీమ 8.00 నిత్యసాహితి 8.15 లలితసంగీతం 8.45 జానపదగేయాలు 9.30 అ. భా. ప్రాంతీయ సంగీతం 10.30 వాతావరణ సూచన.

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనాం 7.05 లలితసంగీతం 7.30 ఫిల్మ్‌గానే 8.10 చిత్రసీమ 9.00 పిలర్ మ. 2.00 ఫిల్మ్‌గానే 2.50 సుగం సంగీత్

సా. 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మ్‌గానే 7.20 భారతి దర్శిని 7.50 వార్తాలహరి 8.02 కార్యక్రమావళి 8.05 రాష్ట్రీయ గీత్ 9.00 నైరంగ్ 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

(357.1 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాలం పసులు 6.55 ప్రబోధం 7.04 ప్రసార విశేషాలు 7.15 సంస్కృత పరిచయం 7.30 వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.20 నాదస్వరం

మ. 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడి పంటలు 1.20 చిత్రతరంగిణి

సా. 5.55 సుఖ సంసారం 6.15 స్థానిక ప్రకటనలు 6.20 చిత్రతరంగిణి 6.30 గ్రామలక్ష్మి 6.45 కబుర్లు 6.55 సేద్య సమాచారం 7.00 జనమాధురి 7.15 పంట సీమలు 7.45 యువభారతి 8.00 యువ వేదిక 8.25 యువభారతి 9.30 అ. భా. ప్రాంతీయ సంగీతం 10.30 ప్రసారసమాప్తి

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 కురళముదం 6.10 తుదిప్పాడల్‌గల్ 6.35 సంగీతామృతం 7.25 సంగీతముంబరి 9.04 చిత్రగానం

సా. 5.30 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 జానకిసుందరరాజన్ 12.30 మూగ సెయిదిగల్ 12.50 మెల్లిసై 1.04 చిత్రగానం 2.10 వాద్యగోష్ఠి

సా. 5.04 తాళక్కుడి అయ్యాస్వామి 6.05 చిత్రగానం 6.15వాద్యగోష్ఠి 6.30 మానిల సెయిదిగల్ 7.00 చిత్రగానం 7.25 గ్రామియ కళై 7.30 పవసాయదారులకు 8.30 సంగీతం 9.15 సంస్కృత కార్యక్రమము 9.30 అ. భా. ప్రాంతీయ సంగీతం 10.30 ఇన్నిసై, చిట్టిబాబు: వీణ 11.04 ప్రసార సమాప్తి.

గూడ్సు పట్టాలుతప్పగా 10మంది మరణం: 5 గురికి గాయాలు

గౌహతి, జులై 3: గౌహతి—లుండింగ్ సెక్షన్‌లోని సత్తర్‌కోలా, లంపకెర స్టేషన్‌ల మధ్య నిన్న సాయంత్రం ఒక గూడ్సురైలు పట్టాలు తప్పగా పది మంది మరణించారని, అయిదుగురు గాయపడ్డారని యిక్కడి రైల్వే ప్రధాన కార్యాలయానికి వార్తలు అందాయి.

49 వాగన్లు పట్టాలుతప్పి పడిపోయాయి దానితో ఆ సెక్షన్‌లో రాకపోకలకు అవరోధం కలిగింది.

గాయపడిన వారిని లుండింగ్‌లోని రైల్వే ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి యిప్పుడు మెరుగు పడినట్లు తెలియవచ్చింది.

రాష్ట్రంలో ప్రాథమిక విద్యపై 5వ ప్రణాళికలో 100 కోట్లు ఖర్చు

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, జులై 3 : ఆంధ్రప్రదేశ్ పదవ ప్రణాళిక కాలంలో ప్రాథమిక విద్యలో రు 100 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందనీ, ఈ ప్రాథమిక విద్యా రంగానికి సంబంధించిన పిల్లలు 42 లక్షలు మందికి ఉంటారనీ సమీపకాలం ఏడైనా వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్లను రిక్రూట్ చేయవలసి ఉంటుందనీ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ నిన్న ఇక్కడ సన్నాహక వారిలో మాట్లాడుతూ చెప్పారు.

6 నుంచి 14 ఏళ్ల వరకు గల పిల్లల సంఖ్యనీ ప్రాథమిక విద్య గరపాలని కేంద్రం సంకల్పిస్తే, ఈ సమయానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త కార్యాలయాన్ని తలపెట్టిందనీ షెడ్యూల్డు తరగతులకు, షెడ్యూల్డు కులాలకు చెందిన పిల్లలకు సరిగా విద్య చెప్పడానికి ఉపాధ్యాయులు ఉన్నారనీ అన్నారు.

రోటరీ క్లబ్‌చే బస్ షెల్టర్ నిర్మాణం

శ్రీ కె. ఎస్. ప్రకాశరావు నివాసంలో రోటరీ క్లబ్ నిర్మించిన రెండవ బస్ షెల్టర్ ఎయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కె. బాలకృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు కె. రామకృష్ణరావు స్వాగతం చెప్పారు.

అంక్టాడ్ బృందంలో బంగ్లా సభ్యత్వ సమస్య

పాక్ వ్యతిరేకత చెలరేగిన స్థితి

లండన్, జులై 3: అంక్టాడ్‌లో బంగ్లాదేశ్ ఈ వరకే సభ్యత్వం పొందినప్పటికీ అంక్టాడ్‌లోని 77 రాజ్యాల బృందంలోని ఆసియా బృందానికి బంగ్లాదేశ్‌ను దూరంగా వుంచడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నం సఫలం కావడం లేదని తెలియవచ్చింది.

ఈ బృందంలో సభ్యత్వ సమస్యను సామూహికాభిప్రాయం ద్వారా పరిష్కరించాలి గాని మెజారిటీ వోటింగ్ ద్వారా కాదని, బృందం ఏర్పాటయినప్పుడు నిర్ణయించబడింది. ఆ నిర్ణయం అసరాగా పాకిస్తాన్ యింతవరకు తన ప్రయత్నం నెగ్గించుకుంటున్నది. ఇజిప్టు బృందం వెలువల వుంచేందుకు ఆ నిర్ణయం జరిగింది.

అయితే బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా యిది వరకు పాకిస్తాన్‌కు బాసటగా నిల్చిన దాని ఆరడ్‌మిత్ర దేశాల మద్దతు కూడా ఆదికోల్పోయి వున్నదని, అందువల్ల, పాకిస్తాన్ ప్రయత్నం యింకెంతో కాలం నిలవదని జెనీవానుంచి వార్తలు వచ్చాయి.



రైతులకి ఎరువులు మొదలైన వాటి సప్లయి మెరుగుపడాలి

బందరు పురపాలక సంఘం బడ్జెట్

(స్వకీయ విలేఖరి)

బందరు, జులై 3 : బందరు పురపాలక సంఘం 1973-74 బడ్జెట్‌లో రు. 8,96608-30 మిగులు ఏర్పడింది. ఈ నీరు ఆదాయం రు 64,10,001 ప్రారంభ నిల్వ రు 1,63239 కాగా, మొత్తం ఖర్చు రు 56,77,632 అని పురపాలక ప్రత్యేక అధికారి శ్రీ ఎన్. మంగాచార్యులు తెలిపారు. ఈ బడ్జెట్‌ను పురపాలక సంఘం యిటీ ఏప్ అమోదించింది.

పెట్టుబడి కాతా క్రింద కంకర రోడ్లు వేయడానికి రు 80 వేలు, తారురోడ్లకు రు. 25 వేలు, ఇతరరోడ్లకు రు 20 వేలు, నీటి సరఫరా పథకం అభివృద్ధికి రు 1 లక్ష, మరో రహదారి బంగళా నిర్మాణానికి, రవీంద్రబాబ్ టూరింగ్‌రోడ్లకు రు 90 వేలు, ప్రజారోగ్య రాజకు లారీ కొనుగోలుకు రు 40 వేలు, అదనపు ఏధిరైట్లకు రు 12 వేలు, పైస్కూలు భవన నిర్మాణానికి రు 28 వేలు ఎలిమెంటరీ పాఠశాల భవనాల నిర్మాణానికి రు 18 వేలు కేటాయించారు.

న్యూఢిల్లీ, జులై 3 : ఈ సంవత్సరం ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు రైతులకు ఎరువులు క్రిమిసంహారక ఔషధాలు మొదలయిన వాటి సప్లయిని ఇక ఆలస్యం చేయకుండా మెరుగు పరచవలసి ఉందని వ్యవసాయ మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు నిన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే అధ్యక్షతను నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో, రైతుల సరఫరా అవసరాలు పట్ల నీటి వనరులు, భూసారం పరిరక్షణ నిర్వహణ పట్ల తక్షణం ఇతోధిక ప్రచారం నిర్వహించటం ఆవశ్యకం అని, అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ పథకాల నిర్వహణ పద్ధతిని గురించి అధికారులు సమీక్ష జరిపారు.

రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ సిబ్బంది సమ్మె

హైదరాబాద్, జులై 3 : ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని స్టేట్‌బ్యాంకు కార్యాలయాలలోను నిన్నటి నుండి సిబ్బంది నిరవధిక సమ్మె ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్నిబ్రాంచీలలోని 5500 మంది సిబ్బంది నిన్న సమ్మెలో చేరారు. బ్యాంకు కార్యకలాపాలు స్థంభించి పోయాయి.

సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనరసయ్య నిన్న విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శితో సహా సంఘంలో నలుగురు ముఖ్యకార్యనిర్వాహకులను బ్యాంకు అధికారులు సస్పెండు చేయటం సిబ్బందిపై పగ తీర్చుకునే వైఖరి అవలంబించటమే అవుతుందని అన్నారు.

గుడివాడలో పాక్షికంగా సమ్మె

గుడివాడ, జులై 3 : గుడివాడ పట్టణంలోని స్టేట్ బ్యాంకి సిబ్బందిలో ఒక వర్గం వారు కేంద్ర సంఘం ఆదేశం ప్రకారం నిన్నటి నుంచి సమ్మె చేస్తున్నారు. మిగిలిన సిబ్బందిలో నిన్న బ్యాంకు కార్యకలాపాలు సాగాయి. (స్వ. వి.)

రాజమండ్రిలో సమ్మె జరగని స్థితి

రాజమండ్రి నుండి అందిన వార్తల ప్రకారం పట్టణంలోని నాలుగు స్టేట్ బ్యాంకి కార్యాలయాలలో సిబ్బంది సమ్మెలో పాల్గొన లేదని తెలుస్తున్నది. రాజమండ్రి, ఇన్సినస్‌పేట, ఆంధ్రపేపర్‌మిల్స్, ధవళేశ్వరం బ్రాంచీలు నిన్న మామూలుగా పనిచేశాయి. రాజమండ్రి కార్యాలయంలోని 104 మంది సిబ్బందిలో 34 మంది, పేపర్‌మిల్స్ బ్రాంచీలో 10 మంది సమ్మెలో పాల్గొన్నారు. ధవళేశ్వరం, ఇన్సినస్‌పేట బ్రాంచీలలో ఎవరూ సమ్మెలో పాల్గొనలేదు.

మోడురిసమస్య

ఈలల సంగీతం

(10 రు లు బహుమతి పొందిన లేఖ)

మా ఊరిలో సినిమాకు పోతే సినిమా హాలులో సినిమా మొదలు పెట్టినప్పటి నుంచి సినిమా ఐపోయే వరకు ఈలలు వేస్తూనే వుంటారు. సినిమా సంగీతానికి బదులుగా ఈలల సంగీతం వినవలసి వస్తోంది.

ఎస్. మహబూబ్ బాషా, డోర్ నెం. 1/525—బి, సున్నపు రాళ్లపల్లి, కడప పోస్టు, కృ. జి.

పెట్రోలు కొరత

మా ఊరిలో దాదాపు 15,200 మోటారు సైకిళు వున్నాయి. కాని ఒక లీటరు పెట్రోలు కూడా దొరకడం చాలా ఇబ్బంది పడుతున్నాము.

కె. వి. సి. వి. నాగేశ్వరరావు, ఇంటర్ మీడియట్, పెదారికట్ల పా, పాలకొల్లు, ఒంగోలు జి.

కుర్చీలు, వ్రాతబల్లలూ లేవు

మా ఊరిలో 600 మంది విద్యార్థులు గల పురపాలకోన్నత పాఠశాల 1969 లో కాలిపోయింది. అప్పటి నించి పర్నిచర్ లేక నేలమీద కూర్చోవలసి వస్తోంది.

కె. ఎం. సావిత్రి, 10వ తరగతి, కేదారి కె. విశ్వనాథస్వామినాయుడు, 3—1—24, పేలూరు రోడ్డు, గిరింపేట, వి. జి.

అంతర్‌రాష్ట్ర సమస్యలకు శీఘ్ర పరిష్కార సాధన

కౌలాలంపూర్, జులై 3: అంతర్‌రాష్ట్రీయ సమస్యలన్నిటికీ శాంతియుత పరిష్కారం శీఘ్రంగా జరిగేట్లు చేయటానికి శాశ్వత యంత్రాంగాన్ని నెలకొల్పటం అవసరం అని తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా నిన్న చెప్పారు. నీటివనరులు, విద్యుచ్ఛక్తి వనరులు వీటికి సంబంధించిన సమస్యల గురించి వ్యవహరించడంలో జాతీయ దృక్పథం చాలా ప్రధానం అని చెప్పుతూ, అంతర్‌రాష్ట్రీయ జలాల వినియోగానికి సంబంధించిన తగాయిదాలు పరిష్కారం అయినప్పటికీ శాంతి, సౌభాగ్యాల నూతన శకం ప్రారంభం అవటమే కాకుండా భావ సమైక్యతకు పునాదులు దృఢతరం కాగలవని శ్రీ షా పేర్కొన్నారు.

శ్రీ షా, రాష్ట్రాల నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రుల 7వ సమావేశాన్ని నిన్న ఇక్కడ ప్రారంభించారు.

ప్రస్తుతం లాభసాటి కాగలదని అనుకొనే పథకాలని మాత్రమే మంజూరు చేయటం జరుగుతున్నప్పటికీ, అనావృష్టికి గురిఅయ్యే ప్రాంతాలలో, ఆర్థిక లాభం దృష్టిలో పెట్టకుండా పథకాలను రూపొందించటం సబబుకాదని ఆయన అన్నారు.

ఖర్చు ఎక్కువ అయినప్పటికీ, అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాలలో ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలని ఆయన అన్నారు.

అనావృష్టి ప్రాంతాలనుంచి భారీఎత్తున ప్రజలు సుభిక్షంగా వుండే ప్రాంతాలకు చెల్లే పరిస్థితులు కల్పించటం కంటే ఆ ప్రాంతాల్లోనే సుభిక్షంగా వుండేట్లు చేయటం సుభిక్ష పరిస్థితులను వెలకొల్పటం పాడుపరితనం కాగలదు అని ఆయన అన్నారు.

విషం కలిపిన కల్లు తాగి తండ్రి, నల్గురు బిడ్డల మృతి

కొట్టాయం, జులై 3 : ఇక్కడకు 50 కిలోమీటర్ల దూరంలో మంజేరి సమీపాన గల కరికత్తూర్‌లో మొన్నరాత్రి ఒక తండ్రి ఆయన నలుగురు పిల్లలు మరణించారు. వారి మరణానికి కారణం విషం తినడం అని భావించబడుతున్నది.

ఇది ఆత్మహత్య అని పోలీసులు అనుమానిస్తున్నారు.

తండ్రి విషం కలిపిన కల్లును తన నలుగురు పిల్లలకు యిచ్చి తాను కూడా తాగా డని తండ్రి అప్పటికప్పుడే మరణించగా పిల్లలు ఆసుపత్రిలో మరణించారని చెప్పబడుతున్నది.— ఈ సంఘటన జరిగినప్పుడు ఆ పిల్లల తల్లి మరో నలుగురు పిల్లలు యింట్లో లేరు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దినఫలం

4-7-1973 బుధవారం
శక సం 1895 ఆషాఢమాసం 13

మేషం: మీకు ముందుంది లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. అశ్విని నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృషభం:— సామాన్యమైన పనులకు కూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. రోహిణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం

మిథునం:— వృత్తిలో పాటిపాటి పోటీ తగ్గుతుంది. సాహసములో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కర్కాటకం: మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి ప్రశంసాపాత్రంగా ఉంటుంది. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

సింహం: - ఇదివరకు మీ కార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. మఘా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య: అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి రాగలదు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి. హస్త నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తులః— వృత్తి వ్యాపారాల్లో మీరు యిది వరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. స్వాతి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం:— సామాన్యమైన పనులకు కూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురవుతారు. అదనపు బరువు బాధ్యతలు స్వయం జరుగుతుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు: ఈ దినం మీ కార్యక్రమాలకు అనుకూలమైన మార్పులు వస్తాయి. సంతోషకరమైన సమాచారం అందగలదు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మూలా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మకరం: లాభం రావలసిన పనులకోసం శ్రమ రావచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జాగ్రత్త వహించడం అవసరం. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం: సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మీనం: ఈ దినం మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురవుతారు. అదనపు బరువు బాధ్యతలు స్వయం జరుగుతుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

— షహేష్

వెండి, బంగారం ధరలు

బొంబాయి మార్కెట్

వెండి స్పాట్	రు.	621-00
బంగారం	రు.	324-00
" సెటిల్	రు.	270-00

హైదరాబాద్ మార్కెట్

వెండి కిలో	రు.	605-00
,, 10 గ్రాములు	రు.	6-20

24 వ నవ

సీతే ! రాక్షసరాజేన
పరిక్రీడ యథా సుఖం
జాదీయహో యథాధీరు !

స్త్రీణాం యువ్యసనమ్ధ్రువమ్ 34

నా మాట అర్థం చేసుకో సీతా ! లంకేశ్వరునితో సుఖంగా కాలం వెళ్లించు. ఆనాళ్ల యవ్వనం అస్థిరం. నా రేడుకు నీకూ తెలుసు. పొలిపోంగులాంటి ప్రాయాన్ని వృథా వెళ్లించకు.

యౌవన్నతే వ్యతిక్రాంతే
త్వాపత్సుబ హువాప్నుహి
ఆయుంతా దాటిపోకుండానే చేతికందినభోగాలనుభవించు.

ఉద్యానాని చ రమ్యాణి
సర్వతోవనానిచ 35
సహరాక్షసరాజేన
చరత్వంమదిలోక్షణే
స్త్రీసహస్రాణి తేదేవి !
వశేస్థాస్యంతి సుందరి ! 36

మా మహారాజుతో కలసి అందమైన ఉద్యానవనాలలో, క్రీడాపర్వతాల పూదోటలలో స్వేచ్ఛగా విహరిస్తూ ఉండు. వేల కొలది రాక్షస స్త్రీలు నీకు సేవలు చేస్తూ ఉంటారు. ఇలాటి వైభవం అనుభవించడానికి ఎందుకు ఒప్పుకోవు సుందరీ !

రావణం భజ భర్తారం
భర్తారం సర్వరక్షసాం
ఉత్పాట్యవాతే హృదయం
భక్షయిష్యామి మైథిలి ! 37
యదిచేన్ వ్యాహృతం వాక్యం
నయథావత్కరిష్యసి

నా మాట విను. సర్వరాక్షస సార్వభౌమునైన మా మహారాజును చేపట్టు. నేను చెప్పినట్టు చెయ్యకపోతే నీ గుండె పీల్చివేసి మిలిపేస్తాను.

తతశ్చండోదరీ నామ
రాక్షసీ క్రూరదర్శనా 38
భ్రామయంతీ మహచ్శూల
మిదం వచన మబ్రవీత్

తరువాత చండోదరి అనే రాక్ష

అణ్వస్త్ర ప్రయోగ రాకెట్ల నిర్మాణంలో చైనాకు చిక్కులు

న్యూయార్క్, జులై 3 : అణ్వస్త్రాలను ప్రయోగించడానికి వినియోగించే రాకెట్ల విషయంలో చైనా బ్రహ్మాండ సాంకేతికమైన చిక్కులలో పడినట్లు తెలుస్తున్నది.

అయితే ఈ చిక్కులవలన అణ్వాయుధాల విషయంలో చైనా కార్యక్రమం దెబ్బతిన్నట్లుగా భావించరాదని అమెరికా రక్షణ నిపుణులు అంటున్నారు. రాకెట్ల నిర్మాణం విషయంలో చైనా బ్రహ్మాండ ఎదుర్కొంటున్న చిక్కులవలన ఇంకా కొంత కృషి చేస్తేనేగాని చెప్పుకోదగినంత సంఖ్యలో దీర్ఘ లక్ష్యంగల అణ్వాస్త్ర రాకెట్లను నిర్మించజాలదనీ, అప్పుడుగాని చైనాకు అత్యంత శక్తివంతమైన రాజ్యం హోదా లభించదని అమెరికా నిపుణులు అంటున్నారు.

అమెరికాకు అందుతున్న సమాచారాన్ని బట్టి చైనా ఏవో కొన్ని మధ్యతరగతి రాకెట్లను (1600 కిలోమీటర్ల లక్ష్యం గలవి) తయారు చేసిందని తెలుస్తున్నది.

అమ్మకము

దాదాపుగా సమీపంలో వున్నటువంటి 10,000 చదరపు గజాలు గల ఒకేస్థలము, వివిధ ప్లాట్లుగా విభజించబడి అమ్మబడును. రైల్వే స్టేషన్ కరెంటు, బావి, సిటీస్థాయి, మెయిన్ రోడ్ వగైరా సౌకర్యము గలవు, హైదరాబాద్, వరంగల్‌కు 4 స్టేషన్ల దూరంలో గలదు. పరిశ్రమలకు విక్రయించి అనువైనది.

వివరములకు
పోస్ట్ నెం. 49135 ను సంప్రదించండి.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూర్తిలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్రవారపత్రిక మరియు భారతి అనువారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
తాండూరు —	హైదరాబాద్
షాద్‌నగర్ —	"
ఆదిలాబాద్ —	ఆదిలాబాద్
జడ్చర్ల —	మహబూబ్‌నగర్
పవనపర్తి —	"

మేనేజరు, ఆంధ్రప క.

WANTED

Wanted experienced Engineers/ Mechanics for Mico Fuel Injection Service Station at Nellore and Bombay. Experienced persons knowing local languages apply in own handwriting stating salary expected to: INDUSTRIAL ENGINEERS, 1/155, Mount Road, Madras—2.

పుస్తకములు

తెలుగు, ఇంగ్లీషు స్వయంశిక్షణ, ఇంగ్లీష్ నుండి సులభంగా చదువను, వ్రాయను, మాట్లాడను నేర్చుకొనవచ్చును. వెల రు. 6.25
మహాగారడీ జాలరహస్యం రు. 6.00
ఎముక్కువని స్వబోధిని (బొమ్మలతో) రు. 5.50
కొక్కోకం అసలు ప్రాచీన కళాశాస్త్రం (బొమ్మలతో) రు. 3—50 పోస్టు ఖర్చులతో సహా.
Meena&Co. P.B.No.297 Madras-1.

MACHINERY

"మోడీ" యంత్రములు ఇవ్వడము "పరంపరపు వెల్లంపు లేనట్ల" యనుసలబడె. నత్తర పైర్ వర్కేస్ పద్ధతులమీదన అభిరుచిగలవు. వెల్డింగ్ (టాన్స్‌ఫార్మర్, లేతులు, ప్రింటింగు, బాండ్ పేపరులు-క్రేషి మైనవి! నరసమైనవి! వేలాది సంఖ్యలో దక్షిణాఇండియాలో నడిచేస్తున్నాయి. 5 ఏండ్ల హామీ. వెంటనే డెలివరీ చేయబడును.
'Modi' 28/E, PostOfficeSt Madras1



సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? ఆపాయకరమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన వికృతులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కావుతుంది. సకాలంలో హెడన్‌సాలో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన బర్మాను మూలశంక నివారణము. 108 దేశాలలో వైద్యులందరూ సిఫారసు చేస్తున్నారు. హెడన్‌సా త్రీవ్రంగా గుడాన్ని చీల్చి బాధను దురదను శమింపజేస్తుంది-నివారణము ఎంతమాత్రము కష్టమనిపించదు హెడన్‌సాలో ఉండే ఆయింటుమైన మందులు సామర్థ్యంగా గుడాన్ని కలిగించి రక్త శంకలను ముడుపింపజేసి ఆరోగ్యకరమైన టిష్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి. మూలశంకలకు సకాలంలో హెడన్‌సా చికిత్స చేసుకుంటే ముప్పుందు శస్త్ర చికిత్స అవసర ముండదు!
హెడన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada.
Phones: 75667 & 75226.

మృతుడైన బీహార్ సోషలిస్టు ఎం. ఎల్. ఎ. భార్యకు పింఛన్

పాట్నా, జులై 3 : శ్రీ అబ్దుల్ గఫూర్ నాయకత్వాన ఏర్పడిన బీహార్ కొత్త మంత్రి వర్గం నిన్న రాత్రి తొలిసారిగా సమావేశమై, ఏప్రిల్‌లో రాంచీలో జరిగిన దాడి ఫలితంగా ప్రముఖ సోషలిస్టు నాయకుడు, శాసనసభ్యుడు శ్రీ సూరజ నారాయణ్‌సింగ్ యిటీవల మరణించడం పట్ల సంతాపం ప్రకటించింది. ఆయన భార్యకు 3 వందల రూపాయల నెలసరి పింఛన్ యివ్వాలని వాణిజ్య శాస్త్ర పట్టభద్రుడైన ఆయన కుమారికి ప్రభుత్వం ఉద్యోగం యివ్వాలని నిర్ణయించింది. రాజకీయ బాధితుల పింఛన్ పథకం కింద ఈ పింఛన్ యివ్వాలని నిర్ణయించబడింది. ఆంతేగాక ఆమెకు యిల్లు గాని, యింటి భాగం గాని సమకూర్చే వరకు ఆమె భర్త ఉంటూ వచ్చిన ఎం. ఎల్. ఎ. క్వార్టర్‌లో ఆమెను ఉండనివ్వాలని సమావేశం తీర్మానించింది.

భర్త మిగిల్చిపోయిన అప్పులు తీర్చడానికి ఆమెకు 20 వేల రూపాయలు మంత్రివర్గం మంజూరు చేసింది.

శ్రీ సూరజనారాయణసింగ్ మృతికి కారకులు, పరిస్థితులపై ఒక న్యాయవిచారణ సంఘం దర్యాప్తు జరుపుతున్నది.

వాటర్‌గేట్ కేసుపై నిక్సన్ సాక్ష్యమివ్వరు

'వైట్‌హౌస్' వైఖరిని స్పష్టీకరణ

వాస్తవ్టెమెంటి, జులై 3 : 'వాటర్ గేట్' కేసు పై సెనెట్ ఉపసంఘం విచారణ ఆగస్టులో పూర్తి అవుతుందని, ఆ తర్వాతనే తగు సమయంలో జరిపించి నిక్సన్ ఒక ప్రకటన చేయగలరని లంతపరకు మవుసంగానే వుంటారని, అధ్యక్షుని పత్రికా వ్యవహారాల కార్యదర్శి రోనాల్డ్ జిగ్లర్ నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

ఏ విచారణ సంఘం ముందు కైనా వచ్చి నిక్సన్ సాక్ష్యం చెప్పే ప్రశ్న లేదని ఆయన పునరుద్ఘాటించారు.

అధ్యక్షుని పదవి పట్ల, రాజ్యాంగాధికారాల పట్ల నిక్సన్‌కు ప్రత్యేక బాధ్యతలు కలవని అంటూనే ఆయన ఏ కమిటీ ముందుకు వచ్చినా సాక్ష్యం చెప్పబోరని జిగ్లర్ పేర్కొన్నారు.

ఎ. సి. సి. వారి పప్కల్ ఎరువుల మార్కెటింగ్: వి. కె. రావు ప్రారంభోత్సవం

విజయవాడ, జులై 3: సస్యాభివృద్ధికి ఎరువులు సుముఖ్యమైనవని, సాంప్రదాయపు పద్ధతులలో ఎరువులను విరివిగా వాడడం జరుగుతుందని, ఎరువుల ఉత్పత్తిని పెంపొందించడానికి ప్రభుత్వం అధికంగా తోడ్పడుతుందని రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు నేటి ఉదయం ఇక్కడకు సమీపంలోని వాజేళ్లలో జరిగిన సభలో పేర్కొన్నారు.

వాజేళ్లలో ఆసియా యోజక్ సిమెంట్ కంపెనీ వారిచే కృష్ణా సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో నిర్మించబడిన పుష్కల్ గ్రాన్యులేటెడ్ ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేసిన ఎరువుల విక్రయానికి శ్రీ వి. కె. రావు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఎరువుల వినియోగంలో భారత్ చాలా వెనుకబడి వున్నదని శ్రీ రావు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇది ఇంకా తక్కువగా వున్నదన్నారు. పంటల అభివృద్ధికి నత్రజని ఫాస్ఫేట్ పొటాషియం ఎరువులు అవసరమని, కాంప్లెక్స్ ఎరువుల కర్మాగారాలు నీటిని బాగా ఉత్పత్తి చేస్తున్నవని, కాని ఎరువుల అవసరాలకు, సరఫరాకు మధ్య చాలా అంతరం వున్నదని ఆయన అన్నారు.

ఎరువుల ఉత్పత్తి పెంపుదలలో ఈ అంతరం తగ్గగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేస్తూ, తాడేళ్లలో ఎ. సి. సి. కంపెనీ వారు నిర్మించిన ఎరువుల గ్యాస్యు ఫికేషన్ విభాగం ఆంధ్రప్రదేశ్‌లో ఈ రకం కర్మాగారాల్లో మొదటిదని చెప్పారు. ఈ రకం ఎరువులు రైతులకు చాలా ప్రయోజనకరమని, కిల్తీ చేయడానికి వీలుపడదని, విని యోగించడం తేలికని ఆయన పేర్కొంటూ ఈ కర్మాగారానికి అవసరమైన ముడి ఎరువులు సమకూర్చి చేయడంలో రాష్ట్రప్రభుత్వం శాయశక్తులా తోడ్పడుతుందని హామీ ఇచ్చారు. మొదటి దఫా ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన 5 లారీల ఎరువుల విక్రయ పత్రాలను శ్రీ రావు వర్తకులకు అందజేశారు.

ప్రారంభంలో ఎ. సి. సి. సిమెంట్ మార్కెటింగ్ డివిజనల్ మేనేజర్ (సికింద్రాబాద్) శ్రీ కేస్కర్ స్వాగతోపన్యాసిస్తూ, ఈ ఫ్యాక్టరీ సాలుకు 50 వేల టన్నుల ఎరువుల ఉత్పత్తి చేసే శక్తి కలదని, అయితే ప్రారంభ దశలో ప్రస్తుతం వున్న పరిస్థితి వల్ల ఎరువుల కొరత కారణంగా పరిమిత శక్తితో పని చేస్తుందని చెప్పారు. ఈ గ్రాన్యులేటెడ్ పుష్కల్ ఎరువుల ప్రయోజనాన్ని గురించి ఆయన చెప్పారు.

భారత ఫెర్టిలైజర్ అసోసియేషన్ దక్షిణ ప్రాంతం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఎ. శంకరన్ తమ ప్రసంగంలో భారత్‌లో ఎరువుల ఉత్పత్తి వినియోగం పరిస్థితిని విదేశాలలో పరిస్థితిని గురించి వివరించారు. భారత దేశం అభివృద్ధికి వ్యవసాయ రంగంలో నూతన విజ్ఞాన శాస్త్ర ప్రక్రియలు అభివృద్ధి చెందవలసి వున్నదని ఆయన అన్నారు. భారత్‌లో ఎరువుల వినియోగం ఉత్పత్తి చాలా తక్కువ స్థాయిలో వున్నదని, ఎరువుల ఉత్పత్తిలో మనం స్వయంసమృద్ధి సాధించాలని ఆయన అన్నారు.

సిమెంట్ మార్కెటింగ్ అగ్రోడివిజన్ శ్రీ టి. రామకృష్ణ, అసిస్టెంట్ మార్కెటింగ్ అగ్రోడివిజన్ శ్రీ కె. సి. రామ్మూర్తి, పత్రికా రిపోర్టర్ శ్రీ జి. డెస్సా, శ్రీ ఆర్. హెచ్. కొటారి, శ్రీ జె. ఎస్. ప్రకాశ్ ప్రభృతులు అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ కాకుస్థ్య పంగన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

తర్వాత గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు లాడేళ్లి పంచాయితీ కార్యాలయం సందర్శించారు. సర్పంచ్ శ్రీ ఎల్. పైడి పల్లి సమర్పయ్య, ఉప సర్పంచ్ ప్రభృతులు స్వాగతం చెప్పారు. వారు శ్రీ వి. కె. రావుకు ఒక వినతిపత్రం సమర్పిస్తూ లాడేళ్లలో కెర్నల్ ఫ్యాక్టరీ సత్వరంగా నిర్మించాలని మంచినీటి సరఫరా పథకం త్వరితగతిని పూర్తి చేయించాలని కోరారు.

డి. పి. ధర్ రుమేనియా పర్యటన ఆంతరం

న్యూఢిల్లీ, జులై 3 : ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ డి. పి. ధర్ ప్రస్తుతం రుమేనియాలో పర్యటిస్తున్నారు. అయితే వీరి యీ పర్యటనకు రాజకీయ ప్రాముఖ్యం ఏమీ లేదని ప్రణాళిక సంఘం ప్రతినిధి ఒకరు కొన్ని పత్రికలలో పడిన వార్తలను పురస్కరించుకొని చెప్పారు.

భారత, రుమేనియాల మధ్య ఆర్థికసాంకేతిక సహకారాభివృద్ధి అవకాశాలను పరిశీలించడానికి వెళ్లారుగాని, ఈ పర్యటనకు ఎట్టువంటి రాజకీయ ప్రాముఖ్యం లేదని ఆయన వివరించారు.

రుమేనియా ప్రభుత్వ ప్రణాళిక సంఘం అధ్యక్షులైన రుమేనియా మంత్రి మండలి ఉపాధ్యక్షుడు శ్రీ మానెస్కూ ఈ మధ్య భారత్ సందర్శించినప్పుడు, రుమేనియా రావలసిందిగా శ్రీ డి. పి. ధర్‌ను ఆహ్వానించి ఉన్నారు.

కాశ్మీర్‌పై అమెరికా వైఖరిలో మార్పు: ఎల్. కె. ఝా వివరణ

శ్రీనగర్, జులై 3 : కాశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రత్యేక హక్కు గురించి అమెరికాలో కొన్ని సంపత్రికలలో నిర్మించబడిన కట్టుకథ విస్తరించడం ప్రారంభమైందని, జమ్మూ-కాశ్మీర్ గవర్నర్‌గా వదనీ స్వీకారం చేసిన తర్వాత శ్రీ ఎల్. కె. జా విస్పష్టంగా పేర్కొన్నారు.

ఆయన యిటీవలి వరకు అమెరికాలో భారత రాయబారిగా పని చేశారు.

అధికారికమైన ప్రకటనల రూపంలో వచ్చిన పూర్వసూచనట్టే తాము ఈ విషయం చెబుతున్నామని, యీ మార్పు ఎంతగానైనప్పటికీ, వాస్తవమైనదే పూహించి చెప్పటం తమకు యిష్టం లేదని ఆయన విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలిపారు.

ప్రపంచంలో భారత్ హోదా పెరిగిందని విజంధ విధానం, మతాతీత విధానం వంటి భారత్ విధానాలవల్ల అవగాహన మెరుగు పడిందని ఆయన అన్నారు.

భారత్‌లోని ప్రాంతాలలో జరిగే విషయాల వల్ల సగటు అమెరికన్‌కు ఆసక్తి లేదని, కాని మహారాష్ట్రలో దుర్భిక్షం వంటి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు "దానినిగురించిన చర్చ" జరుగుతుందని ఆయన వివరించారు

విద్యుద్ఘాతంవల్ల నలుగురి మృతి

జేపోర్ (కోరాపుట్), జులై 3: రాయగడలోని అసిస్టెంట్ పోస్టుమాస్టర్ కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు మొన్న విద్యుత్ ఘాతం వల్ల మరణించారని యిక్కడకు వార్త అందింది. మరణించిన వారిలో అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ భార్య, యిద్దరు పిల్లలు, పుట్టబోయే ఆయన తల్లి వున్నారు.

హైదరాబాదు, జులై 3: ఖమ్మంజిల్లాలో ఈ వారంలో రు. 1.70 కి మృతి చేసే 2005 క్వింటాల్స్ ఆహారధాన్యాలు స్వాధీనం చేసుకున్నట్లు డి. ఆర్. ఒ. ప్రకటించారు.

విజయవాడలో కళాశాలల అధ్యాపకుల నిరసన ప్రదర్శన

విజయవాడ, జులై 3 : తమ న్యాయమైన కోర్కెలపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆంధ్ర ప్రాంత అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘానికి చెందిన సభ్యులు, కృష్ణా జిల్లాలోని వివిధ కళాశాలల అధ్యాపకులు సుమారు 400 మంది నేటి సాయంత్రం ఇక్కడ ప్రదర్శన జరిపారు.

సారథ్య సంఘానికి చెందిన శ్రీయుతులు ఎం. జె. మాణిక్యరావు, యార్లగడ్డ రాజగోపాలరావు, ఎ. వి. కృష్ణారావు, ఎస్. సూర్యప్రకాశరావు ప్రభృతులు ఆధ్వర్యం వహించిన ఈ ప్రదర్శనంలో తెనాలి, గుడివాడ, జగ్గయ్యపేట, నందిగామ, బందరులలో ప్రయివేటు కళాశాల అధ్యాపకులు, విజయవాడలోని లయోలా, కె. బి. ఎన్., శాతవాహన, మాంటిసోరి కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తమ కోర్కెలను తెలిపే అటలను ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ పిరు కానిగిల్డ్ హాల్ నుంచి బయలుదేరి పట్టణంలోని ముఖ్య వీధులలో పూరేగింపు జరిపారు.

తమ జీతాలు సక్రమంగా, నేరుగా ప్రభుత్వమే చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రయివేటు కళాశాలల అధ్యాపకులకు పెన్షన్ ఇంటి అద్దె అలవెన్సు వంటి సౌకర్యాలు కల్పించాలని, జీతాల బకాయిలు చెల్లించాలని, తొలగించబడిన అధ్యాపకులను తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలని కోరుతూ జూన్ 20వ తేదీ నుంచి ఆంధ్ర ప్రాంత అనుబంధ కళాశాలల అధ్యాపకులు నమ్మె జరుపుతున్న విషయం పాఠకులకు తెలిసిందే.

—— ::— ——

ఉస్మానియా పోలీసుస్టేషన్

సిటీపోలీసు ఆధ్వర్యానికి మార్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 3 : ఉస్మానియా విశ్వవిద్యాలయం అవరణ ప్రాంతం విద్యార్థుల సంఘర్షణంకు నిలయంగా ప్రసిద్ధి చెంది, ఇంతవరకు హైదరాబాద్ జిల్లా పోలీసు ఆధ్వర్యాన ఉన్న ప్రాంతాన్ని ఇప్పుడు సిటీ పోలీసు అధికార పరిధికిందకు తీసుకురావడం జరిగింది. జులై 1వ తేదీ అర్ధరాత్రి నుంచి ఉస్మానియా యూనివర్శిటీ పోలీసు స్టేషన్‌ను సిటీ పోలీసు అధికారం కింద ఉంచినట్లు అధికార పత్రాల్లో ద్వారా తెలియజేయబడింది.

సిటీపోలీసులు పటిష్టమైన పద్ధతిగా చేయడంలో అధికారులు తీసుకున్న చొరవ చర్యలలో ఇది ఒకటిగా ఉందని చెప్పబడుతున్నది.

యు. పి. శాసనసభను రద్దు చేయాలి

సంస్థా కాంగ్రెసు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 3 : ఉత్తరప్రదేశ్‌లో శాసన సభను రద్దుచేసి, ఆ తర్వాత ఎన్నికలు జరపాలని సంస్థా కాంగ్రెసు కార్యవర్గం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశానంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్రవర్మ పత్రికల వారితో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలలో తాము పోటీచేయగలమని, ఏ పార్టీతోను ఎన్నికల పొత్తు పెట్టుకోబోమని చెప్పారు.

బి. కె. డి, రాజ నారాయణ్ నాయకత్వంలోని సోషలిస్టు పార్టీ సంస్థా కాంగ్రెసులో విలీనం కావాలని శ్రీ వర్మ విజ్ఞప్తి చేశారు.

—— ::— ——

ఖమ్మం జిల్లాలో వరద నివారణ చర్యలు

హైదరాబాదు, జులై 3: శ్రీ గులాంజలాని ఖమ్మం జిల్లా కలెక్టరు జిల్లా అధికారులు, అనధికారులు సమావేశంలో ప్రసంగిస్తూ, వరద బాధితుల సహాయ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాలకుగాను తగినన్ని లాంచీలు, ఆహార ధాన్యాలు, మందులు నిల్వ వుంచాలని నిర్ణయం జరిగింది. జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా జిల్లా వరదల సహాయ సంఘం ఏర్పాటుజరిగింది. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. భువన సుందరరెడ్డి ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

—— ::— ——

చినమాలపల్లి అగ్ని బాధితులకు సహాయం

కాకినాడ, జులై 3 : కొత్తపేట తాలూకా చినమాలపల్లిలో జూన్ 20 వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించి 72 కుటుంబాలు నిరాశ్రయులైన సందర్భంగా కాలిపోయిన ఇళ్ల స్వంతదారులకు తలా రు. 100 ల చొప్పున, పాటిల్లో అద్దెకు ఉన్నవారికి తలా రు. 50 ల చొప్పున మొత్తం 71ఇళ్లకు రు. 7150 లు సహాయం మంజూరు చేయబడింది.

—— ::— ——

విజయనగరంలో ప్రాంతీయ సహకార సభ

హైదరాబాదు, జులై 3 : శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల ప్రాంతీయ సహకార సభ ఈ నెల 13—14 తేదీలలో కాక 21.22 తేదీలలో విజయనగరంలో జరుగుతుందని రీజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ టి. రామసుబ్బారెడ్డి తెలియజేస్తున్నారు. గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావు దీనికి ప్రారంభోత్సవం చేస్తారు.

తమిళనాడు ప్రభుత్వం చేనేత సమస్యలపై కేంద్రంతో ఘర్షణ

మద్రాసు, జులై 4: దోవతులు, చీరలు, దుప్పట్లు, తువాళ్లు—వీటి ఉత్పత్తిని చేనేత రంగానికి మాత్రమే కేటాయించాల్సి తమ కోర్కెను కేంద్రం ఆమోదించకపోతే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంపై రాజ్యాంగరీత్యా పోరాడగలదని తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎస్. మాధవన్ నేడు హెచ్చరించారు.

ఈ విషయాన్ని ఇప్పటికే కేంద్రం దృష్టికి తీసుకువెళ్లామని, కాని ఇంతవరకు ఎలాంటి సమాధానంరాలేదని ఆయన పత్రికలవారితో చెప్పారు.

ఇందు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక బిల్లును తయారు చేస్తున్నదని దీన్ని ఆమోదించాలని కోరుతూ కేంద్రానికిస అప్పగించనున్నట్లు మంత్రి తెలిపారు. అప్పటికీ సమాధానం రాకపోతే ఆ తర్వాత ఏ చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని, రాజ్యాంగరీత్యానైనా సరే కేంద్రంతో పోరాడేందుకు తాము సిద్ధంగా వున్నామని శ్రీ మాధవన్ అన్నారు. 30 లక్షలమంది చేనేత పనివారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తాము చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అంచులున్న దోవతులను, రంగుచీరలను చేనేత రంగానికి కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్ల క్రిందట ఉత్తర్వు చేసిందని, అయితే రాష్ట్రాలు తమ వీలు వెంట ఈ ఉత్తర్వును పాటించవచ్చునని ఒక మినహాయింపు పెట్టినందున, ఇది కట్టుదిట్టంగా అమలు కావడంలేదని శ్రీ మాధవన్ అన్నారు.

కేంద్రానికి చేనేత విషయంలోను, మరమగ్గాల విషయంలోను నిశ్చితమైన విధానమంటూ లేదని ఆయన విమర్శించారు. కేంద్రం ఒక విధానాన్ని నిర్ణయించి ఖచ్చితంగా అమలు పరచాలన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వ విధానమని, రాష్ట్ర రాష్ట్రాలలో మిల్లులవారిచే పైచేయి రాజ్యమేలుతోందని, రాష్ట్ర ప్రభుత్వం చేనేత గురించి పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు.

యువజనోత్సవాలు ముగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 3: యువకులు తమ శక్తిని, ప్రతిభను సృజనాత్మకము, నిర్మాణాత్మకము అయిన కార్యక్రమాలకు వినియోగించాలని మాజీ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగిన యువజనోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన సభలో పాల్గొంటూ చెప్పారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ వి. నాగేశ్వరరావు స్వాగతం చెప్పారు. యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటరామిరెడ్డి నివేదికను సమర్పిస్తూ ఈ ఉత్సవాలలో భాగంగా జరిగిన వివిధ పోటీలలో రెండు వేలమందికి పైగా యువకులు పాల్గొన్నారన్నారు. రెండు వందల మందికి పైగా బహుమతులు పొందారు. వీరికి శ్రీ నరసారెడ్డి బహుమతులను అందజేశారు. ఉత్సవ నిర్వహణ సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి సందర్శనమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు, ఆర్వర్యాన రెడ్డి హాస్టల్లు ఆడిటోరియంలో యువజనోత్సవాలు ప్రారంభిస్తూ ప్రసంగంలో యువజనులంతా సమైక్యతనుయి, అభ్యుదయకర ఆశయాల సాధనకై పోరాటం జరపాలని ఆంధ్రప్రదేశ్ క్రీడా వ్యవహారాల మాజీ మంత్రి శ్రీ ఎమ్. ఆర్. శ్యామ్‌రావు ఉద్బోధించారు. 10వ ప్రసంస యువజనోత్సవాలు జరుగబోవు సందర్భంగా యీ యువజనోత్సవాలు నిర్వహించబడినవి.

ఆ సందర్భంలో శ్రీ ఎమ్. వెంకటరెడ్డి హాల్లాడుతూ, "ఈ ఉత్సవంలో, రాష్ట్రంలోని రాజకీయ వివాదాలు నిజాలు అడ్డు రాకుండా విభిన్న అభిప్రాయాలు కలిగిన యువజనులంతా పాల్గొనియున్నందుకు తమకి సంతోషంగా వుందని అన్నారు. యువజన కాంగ్రెసు వ్యవహారాలలో ఇతరులు జోక్యం సహించబడదు అని ఆయన హెచ్చరించారు.

జాతీయ విద్యార్థి యూనియన్ కన్వీనర్ శ్రీ ఆర్. వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

జాతీయ సన్నాహక సంఘం ప్రకటనని, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ కె. వెంకటరామిరెడ్డి చదివారు.

శ్రీ ఎమ్. శ్రీధరరెడ్డి కూడా మాట్లాడారు.

సంస్థా కాంగ్రెస్ అధ్యక్ష పదవి: ఆగస్టు 6వ ఎన్నిక

న్యూఢిల్లీ, జులై 3 : సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక ఆగస్టు 6వ జరుగుతుంది. అభ్యర్థుల పేర్లను ప్రతిపాదించడానికి ఆఖరు తేదీ జులై 20. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్రవర్మ నిన్న ఈవిషయాన్ని ప్రకటిస్తూ, అధ్యక్షపదవికితిరిగి పోటీచేసే ఉద్దేశ్యం శ్రీ సాదిక్ అలీకి లేదని అన్నారు.

అంజయ్య చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జులై 3 : తెలంగాణా కాంగ్రెసు వాయకుడు శ్రీ టి. అంజయ్య నిన్నరాత్రి ఇక్కడ దేశీయ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకుని ఆంధ్రప్రదేశ్‌లోని తాజా రాజకీయ పరిస్థితి గురించి చర్చించారు. శ్రీ అంజయ్య నేడు దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ దీక్షిత్‌ను కలుసుకుంటారు. రెండు మూడు రోజులు ఇక్కడ వుంటారు. హైదరాబాద్ తిరిగి వెళ్లేముందు ప్రధానమంత్రిని కలుసుకుంటారు.

జులై 11న పాక్‌కు 440 మంది యుద్ధ ఖయిదీల తరలింపు

న్యూఢిల్లీ, జులై 3 : అస్వస్థులైన 440 మందికి పైగా పాక్ యుద్ధ ఖయిదీలను, పౌరులను స్వదేశానికి పంపాలని భారత, బంగ్లాదేశ్‌లు నిర్ణయించాయి.

పాకిస్థానుకు ఈ విషయం తెలియజేయవలసిందిగా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రధాన ప్రతినిధిని భారతప్రభుత్వం కోరింది.

భారత, బంగ్లాదేశ్‌లు ఈ నిర్ణయాన్ని ఏకకణ్ఠంగా తీసుకున్నవి. ఇరతవరకు అస్వస్థులైన పాక్ ఖయిదీలను స్వదేశానికి పంపివేశారు.

నిన్న నిర్ణయించిన ఈ 440 మందిని జులై 11వ తేదీన వాహా చెక్‌పోస్ట్ సమీపంలో పాక్‌కు అప్పగిస్తారు. జెనీవా సాంప్రదాయం ప్రకారం భారత్ — బంగ్లాదేశ్‌లు ఈ నిర్ణయం చేశాయి.

అంజలి పిక్చర్స్ కంబైన్స్ సమర్పించు



రేపటి విడుదలలు!
ఈదిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	...	అప్సర (ఎ. సి.)
విజయవాడ	...	విజయా టాకీస్
గుంటూరు	...	కృష్ణా మహల్
గుంటూరు	...	విజయాటాకీస్
విశాఖపట్నం	...	అలంకార్ థియేటర్
విశాఖపట్నం	...	రాజేశ్వరికళామందిర్
రాజమండ్రి	...	అప్సర థియేటర్
రాజమండ్రి	...	శ్యామలాటాకీస్
కాకినాడ	...	పద్మనాభా టాకీస్
కాకినాడ	...	క్రౌన్ టాకీస్
నెల్లూరు	...	కనక మహల్
నెల్లూరు	...	విజయలక్ష్మి టాకీస్
గుడివాడ	...	నీలా మహల్
తెనాలి	...	అలంకార్ టాకీస్
విజయనగరం	...	శ్రీకృష్ణసినిమా
ఏలూరు	...	రమామహల్
భీమవరం	...	పద్మ శిపిక్చర్ ప్యాలెస్
మచిలీపట్నం	...	నటరాజ్ పిక్చర్ ప్యాలెస్
శ్రీకాకుళం	...	సూర్య మహల్

★ ★ ★

హైద్రాబాద్	...	శాంతి

మీ తలనొప్పులు అన్నీ మటుమాయమవుతాయి

ఒకే ఒక సారిడన్‌తో

(పేటెంట్ మార్కు 'రోష్')

ఒకే ఒక సారిడన్ కాప్సిని పోగొట్టును, పేదదెర్పును, పనోత్సాహమును కలిగించును.

రోష్ వారి ఒక నాణ్యమైన తయారు



ఇస్లామాబాద్‌లో పాక్ యుద్ధ కైదీల కుటుంబాల ప్రదర్శన

న్యూఢిల్లీ, జూలై 3: పాకిస్తానీ యుద్ధ ఖయిదీల భార్యలు, పిల్లలు నిన్న ఉదయం ఇస్లామాబాద్‌లోని పాకిస్తాన్ పార్లమెంటు భవనం ముందు ప్రదర్శన జరిపి "బంగ్లాదేశను గుర్తించండి" ఖయిదీలను స్వదేశానికి తీసుకువెళ్లండి" అని వినాదాలు చేసినట్లు రేడియో పాకిస్తాన్ నిన్న సాయంకాలం తెలియజేసింది.

ఇదిలా వుండగా యుద్ధ ఖయిదీల బదలాయింపు వ్యవహారాల మండలి నిన్న రావల్పిండిలో సమావేశమై యుద్ధ ఖయిదీల సమస్యను ప్రాధాన్యత ప్రాతిపదికపై పరిష్కరించవలసిందిగా శ్రీ భుట్టోను విజ్ఞప్తి చేసింది.

ఇరాక్‌లో పలువురు సైన్యాధికారుల అరెస్టు

బీరుట్, జూలై 3: ఇరాక్‌లో అధ్యక్షుడు అహ్మద్ హసన్ అల్‌బకర్ ప్రభుత్వంపై తిరుగుబాటును ప్రయత్నించిన నందర్భంగా పెక్కుమంది ఇరాక్ సైనికాధికారులు అరెస్టు అయినట్లు బీరుట్ పత్రిక అల్ నహార్ నిన్న తెలియజేసింది.

పిల్లులరంగానికి సాధారణ వస్త్రాల ఉత్పత్తి: రాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రతిఘటన

హైదరాబాద్, జూలై 3: 120 కోట్ల నిరాటంక సాధారణ దోమతెరలు, చీరలు, బొక్కాగుడ్డలు, లాంగ్‌క్లాత్ డ్రిల్ వస్త్రాలను మిల్లులలో మాత్రమే ఉత్పత్తి చేయాలన్న ప్రణాళిక సంఘం ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటిస్తూ నేటికో 80 శాతం నరుకును చేనేత రంగానికి కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసాద కోటయ్య, ఆంధ్రప్రదేశ్ ఎపెక్స్ చేనేత పనివారి సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ టి. రామకృష్ణయ్య హైదరాబాద్ ఎపెక్స్ సహకార సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. శ్రీరాములు, శాసన మండలి సభ్యుడు శ్రీ అక్కిలకోటయ్యలు గల ప్రతినిధివర్గం నిన్న పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తిని కలుసుకుని ఒక వినతిపత్రం సమర్పించారు.

కేంద్రం నిర్ణయించే ఏ జవుళి విధానమైనా 9 లక్షల మంది జవుళి కార్మికులు, మరమగ్గాల వారికే గాక, చేనేత ద్వారావ్యయం ఉపాధికల్పనలో పుంటున్న 2 కోట్ల మంది చేనేత పనివారికి కూడ పురాది కల్పించేదిగా వుండాలనీ, మిల్లులకు ఏ ధరకైతే నూలు అందుతుందో ఆ ధరకే చేనేత రంగానికి కూడా నూలును సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు ప్రతినిధివర్గం ఎకు వినతిపత్రంలో కోరారు.

బాపట్ల కళాశాల అధ్యాపకులచే పరీక్షల నిర్వహణ

చీరాల, జూలై 3: బాపట్ల అర్ట్స్, సైన్స్ కళాశాల అధ్యాపక సిబ్బంది యూనివర్సిటీ కూడా విద్యార్థులకు కలిగే యిబ్బంది దృష్ట్యా సమ్మెలో పాల్గొనకుండా ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహిస్తున్నారని కళాశాల కరస్పాండెంట్ శ్రీ ముప్పలనేని సేషగిరిరావు నిన్న తెలియజేశారు. ఈ అధ్యాపక సిబ్బంది ఆంధ్ర అనుబంధ కళాశాల అధ్యాపకుల సంఘంలో సభ్యులే.

విద్యార్థులకు మరోసారి యిబ్బంది కలిగేటట్లు చేస్తున్న సంఘం వైఖరిని ఆయన గర్హించారు. విద్యార్థులకు విద్యాసంవత్సరం దక్కేటట్లు చేయడానికి, ప్రభుత్వానికి కొంత వ్యవధి లభించడానికి వీలుగా సమ్మెను వెంటనే ఉపసంహరింపజేసే విషయం గురించి ఆలోచించవలసిందిగా ఆయన అధ్యాపకుల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

చీరాల కళాశాల అధ్యాపకులు సమ్మెను కొనసాగిస్తున్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు చాలా కలత చెందుతున్నారు.

(స్వ. వి.)

విజయవాడలో భారీవర్షం

విజయవాడ, జూలై 3: విజయవాడలో నిన్న మధ్యాహ్నం, తిరిగి నిన్నరాత్రి భారీవర్షం కురిసింది. లోతట్టు ప్రదేశాలు జలమయమై నీళ్ళు నిలిచాయి.

రాజకీయ సుస్థిరత్వం: గఫూర్ వాగ్దానం

పాట్నా, జూలై 3: బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నిన్న రాత్రి రేడియోలో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ సుస్థిరత్వాన్ని సాధించడానికి తాను కృషి చేయగలనని వాగ్దానం చేశారు.

అవినీతిని నిరోధించడానికి, ఆహారధాన్యాలు, సిమెంటు, బొగ్గు కొరతను తీర్చడానికి ధరలను అరికట్టడానికి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి తాను చిత్తశుద్ధితో పనిచేయగలనని ఆయన చెప్పారు.

బీహారులకు సహజ సంపద ఎంతగానో వున్నప్పటికీ, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటిగా వుండిపోయిందని, అభివృద్ధి చెందిన రాష్ట్రాల స్థాయికి దీనిని తీసుకువచ్చడానికి దీర్ఘాయుతమయిన కృషి అవసరమని ఆయన అన్నారు. రాజకీయ సుస్థిరత్వం అర్థిక పురోగతి సాధించడానికి పరిపాలనా సంబంధమైన సంస్కరణలు తీసుకొని రాదలచామని ఆయన ప్రకటించారు.

మంత్రివర్గం పనితీరును మార్చవలసి వుంటుందని కూడా ఆయన చెప్పారు. అధికారుల నియామకం, బదిలీల బాధ్యతను, వున్న లాధికార సంఘానికి అప్పగించగలమని ఆయన తెలిపారు.

ఏ శాఖను చేపట్టరాదని గఫూర్ సంకల్పం

న్యూఢిల్లీ, జూలై 3: బీహార్ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించనున్న శ్రీ అబ్దుల్ గఫూర్ తాను ఏ శాఖనూ నిర్వహించదలచలేదని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వంలోని అన్ని శాఖలనూ పర్యవేక్షించడానికి, వాటి పనిని సమన్వయపరచడానికి తనకు స్వేచ్ఛ లభిస్తుందని ఆయన అన్నారు.

పరిపాలనలో అవినీతిని తాను సహించబోమని, స్థైర్యాన్ని పరిష్కరించడంలో అవసరమైన జాప్యం జరిగితే తీవ్ర చర్యగైకొంటామని ఆయన తెలిపారు.

గుంటూరులో అధ్యాపకుల ప్రదర్శన

గుంటూరు, జూలై 3: గుంటూరుజిల్లాలోని వివిధ కళాశాలల అధ్యాపకులు సుమారు 500 మందినిన్నవల్లభ్యాజీలు ధరించి జిల్లా కలెక్టరు దగ్గరకు పూరేగింపుగా వెళ్లి విజ్ఞప్తి పత్రం సమర్పించారు. తమ న్యాయమైన కోర్కెలు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వం వెంటనే తమ కోర్కెలను అంగీకరించాలని కోరారు.

రద్దుపరి శాసనమండలి సభ్యులు శ్రీ ఎం. గిరిధరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో వివిధ కళాశాలల అధ్యాపకుల సంఘ శాఖలకు చెందిన వారు పాల్గొన్నారు. అధ్యాపకుల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రభుత్వాలు తమ కోర్కెలను న్యాయసమ్మతమయినవని భావిస్తే అంటే సమ్మె విరమణకు సిద్ధమని ప్రకటించారు. ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. కృష్ణారావు ఈ సమ్మె దీర్ఘకాలిక పోరాటంలోని ప్రథమ దశ అన్నారు. శ్రీ పి.వి. అప్పారావు స్వాగతం చెప్పారు. శ్రీ టి. వి. జ. కృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

మైత్రీ ఒప్పందానికి పూర్తిగా కట్టుబాటు: భారత్‌కు రష్యా హామీ

మాస్కో, జూలై 3: భారత్‌తో మైత్రీ సంధీభావాల సూత్రాలనుండి, భారత్‌తో కుదుర్చుకున్న స్నేహ ఒప్పందం నుండి సోవియట్ యూనియన్ ఎప్పుడూ వెనుకంజ వేయదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాల్ శర్మకు రష్యా నాయకులు యిచ్చిన హామీ యిచ్చారు.

శ్రీ శర్మ నిన్న సోవియట్ ఉభయ ప్రజా సభల సమావేశానికి వెళ్లినప్పుడు ఆయనకు ఉభయ సభల అధ్యక్షులు స్వాగతం పలుకుతూ స్నేహ హామీ యిచ్చారు.

సుప్రీం సోవియట్ చేంబర్ యూనియన్స్ సభ అధ్యక్షుడు శ్రీ షిట్‌కోవ్ ప్రసంగిస్తూ సోవియట్ యూనియన్ సాధించిన విజయాలను వివరించారు. తమ పార్టీ నాయకుడు బ్రెజ్నేవ్ అమెరికా యాత్రను ఆయన ప్రస్తావించారు.

మొదటి నుండీ కూడా భారత్ అభివృద్ధికి సోవియట్ సహాయం చేస్తున్నది. భారత్‌తో కుదుర్చుకున్న స్నేహ ఒప్పందం విషయంలో రష్యా ఎప్పుడూ వెనుకంజ వేయబోదని ఆయన హామీ యిచ్చారు.

---:o:---

శ్రీ గఫూర్ ఢిల్లీ ప్రయాణం

న్యూఢిల్లీ, జూలై 3: బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ తన మంత్రివర్గం విస్తరణ గురించి అధిష్ఠానవర్గముతో మాట్లాడేందుకు నేడు ఇక్కడకు రాగలరనుకుంటున్నారు.

నేడే చదవండి! శ్రీధర్ ప్రొడక్షన్స్‌వారి జీవితం

నేడే చూడండి! నవరస మూల జీవనతరంగాలు

104 వ రోజు

GUARANTEED ELECTRICAL SWITCHES ANCHOR

నేడే చూడండి! తాత-మనవడు

శ్రీరామ్ ఫైబర్స్ లిమిటెడ్

(రిజిస్టర్డ్ ఆఫీసు: రిషబ్ ఆవరణ, జామా హిందూరావు, ఢిల్లీ-6)

నోటీసు

మాకే ప్రజలకొరకై జారీ చేయబడిన నాలుగు విషయములలో యీ క్రింద వివరింపబడిన బ్యాంకర్లవద్ద దాఖలు చేయబడిన నాలుగు దరఖాస్తులు రద్దాలో తేది 31 మే 1973 నందు ఢిల్లీలో జరిగిన విశేష సమావేశములో గట్టంగు అయినవని యీ ప్రకటనద్వారా నోటీసు యివ్వడమైనది.

పంజాబ్ నేషనల్ బ్యాంకు:

కోయంబతూరు మరియు కొచ్చిన్.

ఇండియన్ బ్యాంకు:

కోయంబతూరు, కాకినాడ, కొట్టాయం, మదురై, తిరువనంతపురం, తిరునల్వేలి బ్రాంచ్, కోజికోడ్ బ్రాంచ్).

కాబట్టి పైన తెలుపబడిన బ్యాంకర్లవద్ద 1973 మే 29 మరియు 30 వ తేదీన తమ దరఖాస్తులను దాఖలు చేయుచున్న దరఖాస్తుదారులందరూ యీ 12 జూలై 1973 తేదీ లోగా పై బ్యాంకులలో సంప్రదించి, తమ తమ దరఖాస్తులను ముందుగానే పై బ్యాంకులవద్ద డిపాజిట్ చేసినట్లు దాఖలాలు చూపి, బుంబాయి, దూప్లికేటు దరఖాస్తులు దాఖలు చేయగోరడమైనది.

ఓంకార్ నాథ్,
కార్యదర్శి.

తేది: 30 జూన్, 1973.

డీజల్ జనరేటర్ ఆపరేటర్లు

ఫ్యాన్లు, కుట్టు మిషన్లు, ఫ్రాక్షనల్ హార్స్ పవర్ మోటార్లు తయారు చేయు హైదరాబాద్ వర్క్ షాపు హా ఫ్యాక్టరీలో 300/350 కె. వి. ఏ. డీజెల్ జనరేటర్ సెట్‌కు ఆపరేటర్లు కావలెను.

దరఖాస్తుదారులు ఇదే తరహా డీజెల్ జనరేటరు సెట్లు ఆపరేటు చేయడంలోనూ, మెయింటెనెన్సులోనూ, 3–5 సంవత్సరముల అనుభవము పొందియుండవలెను.

అర్హతలు, అనుభవమును బట్టి వేతనము నిర్ణయించబడును. కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్, లీవు, బోనసు, గ్రాట్యుయిటీ వగైరా సౌకర్యములు కంపెనీ నిబంధనల మేరకు పొందగలరు.

అభ్యర్థులు స్వంత దస్తూరిలో దరఖాస్తులు, వయసు, అర్హతలు, వగయిరా వివరములతో హైదరాబాద్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్, పి.ఒ. బాలానగర్ టవున్‌షిప్, హైదరాబాదు– 500 037కు ఈ ప్రకటనతేదీనుండి ఒక వారంరోజులలోపు చేరునట్లు పంపవలెను. దరఖాస్తులు ఉంచిన కవరు పై భాగంలో "HE–15" అని వ్రాయవలెను.

JAY ENGINEERING

హెచ్చరిక

మేము 40 సంవత్సరములకు పైగా బీడీలను రిజిస్టర్డు ట్రేడుమార్కులు (మాటలు—గుర్తులు) "గణేష్ బీడీలు" "మైసూరు బీడీలు" అనివి మరియు—దిగువకనబడిన విధంగా చిన్న పెద్ద బీడీ ప్యాకెట్లు రెండింటిపైన బొమ్మలుదిద్దిన ఉత్పత్తిచే అమ్ముతున్నాము. సదరు ట్రేడుమార్కులపై లేబిల్ మీద ఎరుపు— పసుపు, ఆకుపచ్చ రంగులలోనూ— మధ్యన '501' అంకెలతోపాటు బ్యాక్‌గ్రౌండ్ నీలిరంగులోనూ, అంకెల దిగువభాగం ఎర్రగీతతోనూ చూపబడుతున్నవి. చిన్న పాకెట్లు పింక్ కాగితంలో నీలి రంగుతో ముద్రించబడిన ట్రేడుమార్కు కలిగియున్నది. మా బీడీల అమ్మకం రోజుకు కొన్ని కోట్లలో జరుగుతూఉంది.



సదరు ట్రేడుమార్కుల ద్వారా మేము సంపాదించుకున్న కీర్తిప్రతిష్ఠలను స్వలాభానికి వినియోగించుకోవదలచిన పెక్కుమంది నీతి నియమములేని వ్యక్తులు మా లేబిల్ మాదిరిగానే కనిపించే నకిలీ లేబిల్‌ను రేపర్‌ను ముద్రించి బీడీలు అమ్ముతున్నారు. ఈ నకిలీ లేబుల్స్‌ను మేము తయారు చేయని బీడీలకు చుట్టి మోసంచేసి అమ్ముతున్నారు. ఇది 1958 సంవత్సరం ట్రేడ్ అండ్ మర్చండైజ్ చట్టం క్రింద జైలు, జరిమానా నిబంధనలు విధించడానికి అర్హమైన నేరాలు. కొందరు పేరున్నవారు మేము చర్య తీసుకున్నాము. అయితే ఈ విధంగా నకిలీ లేబిలు, రేపర్లు ఉపయోగిస్తూ అమ్మకంసాగించేవారు అందరినీ హెచ్చరించడం అవసరమని మేము భావిస్తున్నాము. ఈ విధంగా చెయ్యడంవల్ల వారు ప్రాసిక్యూషన్‌కు, శిక్షలకు లోబడడమేగాక, సివిల్ చర్యకైన ఇంజక్షన్ మరియు నష్టపరిహారాది చర్యలను గూడా ఎదుర్కొనవలసి ఉంటారు.

మైసూరు గణేష్ బీడీ వర్క్స్, హెడ్ ఆఫీసు: వినోబా రోడ్, మైసూరు—5

జూలై 6 విడుదల!
ప్రాణ్ శ్రీ వినోద్ ఖన్నా— ఇద్దరిలో ఎవరు కొడుకో? ఎవరు వ్యోమగాడో చూడండి!
ఈస్ట్‌మన్ కలర్
గద్దార్
ఎక్స్‌క్లూజివ్
అందిస్తున్న నవరంగ్ మూవీస్
రిలీజ్, సి.డి.ఓ. శ్రీరమణ మూవీస్



జూలై 14 విడుదల!
ఉదయం ఆటతో....
అశోక్ బ్రదర్స్ సమర్పించు- అభిరామి మూవీస్...
దేవీ అతిథి రాంబా
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: G.N. వేలుమణి
రచన: సముద్రాల Jr.
సంగీతం: G.K. వెంకటేశ్
సహదర్శకుడు: V.S. రంగస్వామి
నవయుగ విడుదల
Veekay